RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 7 | శుక్రవారం 24 - 1 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 7 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 24 FRIDAY JANUARY 2025 PAGES : 8 Rs :2-00




## కాగ్నిజెంట్ నుంచి త్వరలోనే రాష్ట్రానికి గుడ్ న్యూస్: నారా లోకేశ్



దావోస్ : ఏపీ ముఖ్యమ ంత్రి చంద్రబాబు దావోస్ పర్యటన ముగిం చుకుని తిరుగు ప్రయా ణమైనప్పటికీ, మంత్రి నారా లోకేశ్ దావోస్ లోనే ఉన్నారు. ఇవాళ ఆయన కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూ షన్స్ సీఈవో ఎస్. రవికుమార్ తో దావోస్ బెల్వడేర్ లో భేటీ అయ్యారు. రవికుమార్ తో భేటీ అనంతరం మంత్రి లోకేశ్ మాట్లా డుతూ... కాగ్నిజెంట్ టెక్నాలజీస్ నుంచి రాష్ట్రానికి త్వరలోనే గుడ్ న్యూస్ రాబోతోం దని చెప్పారు. "శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్ ను ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, బయో టెక్నాలజీ, రెన్యూవబుల్ ఎనర్జీలో డీప్ టెక్ హబ్ గా తీర్చిదిద్దాలని నిర్ణయి ంచాం. విశాఖ, విజయవాడ, తిరుపతి లో 2.2 మిలియన్ చదరపు అడుగుల కో-వర్కింగ్ స్పేస్ అందుబాటులో ఉంది. కాగ్నిజెంట్ గ్రోత్ స్ట్రాటజీ, ప్రాం తీయ విస్తరణ ప్రణాళికల్లో భాగంగా విశాఖపట్నం వంటి టైర్ -2 నగరాల్లో కార్యకలాపాలు ప్రారంభిం చాలని విజ్ఞప్తి చేశాం. ఏఐ, క్వాంటమ్ కంప్యూ టింగ్ వంటివాటిలో హై స్కిల్డ్ వర్క్ ఫోర్స్ ను తయారుచేయడానికి ఏపీ ప్రభుత్వంతో భాగస్వామ్యం వహిం చాలని కోరాం" అని లోకేశ్ వివరిం చారు. కాగ్నిజెంట్ సీఈ వో రవికుమార్ మాట్లాడు తూ... కాగ్నిజెంట్ టెక్నాల జీస్ లో పని చేస్తున్న 80 వేల మంది ఉద్యో గులను టైర్ -1 నుంచి టైర్ -2 నగరాలకు మా ర్చేందుకు ప్రణాళి కలను ప్రకటిం చామని తెలి పారు. గ్లోబల్ స్కిల్ ఇనిషి యేటివ్ లో భాగంగా జ నరేటివ్ ఏఐ అధునాతన సాం కేతిక నైపుణ్యా ల్లో 10 లక్షల మందికి సాధికారిత కల్పిం చా లని లక్ష్యంగా నిర్ణయిం చా మని వెల్లడిం చారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపా దనలపై త్వం ~లోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామని రవికు మార్ తెలిపారు.

## సింగపూర్ దౌత్యాధికారులతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భేటీ



అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇవాళ సింగపూర్ దౌత్యాధికారులతో సమావేశమయ్యారు. సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్, సింగపూర్ కాన్సుల్ వైష్ణవి వాసుదేవన్ ఇవాళ ఉదయం క్యాంపు కార్యాలయానికి వచ్చారు. పవన్ తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఇరుదేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు, ప్రజల సహకార, సంయుక్త అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. ఈ భేటీపై సింగపూర్ దౌత్య కార్యాలయం కూడా ఓ ప్రకటన విడుదల చేసింది. విజయ వాడలో ఘనమైన ఆతిథ్యం ఇచ్చినం దుకు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు కృతజ్ఞతలు తెలుపుకుం టున్నామని పేర్కొంది. సింగపూర్-ఆంధ్రప్రదేశ్ మధ్య సుదీర్ఘ మైత్రి ఉందని వెల్లడించింది. ఏపీ-సింగపూర్ సంబంధాల బలోపేతం దిశగా ఈ సమావేశం జరగడం అభినందనీయమని సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్ పేర్కొన్నారు.

## ఎవరు వద్దన్నా చంద్రబాబు తర్వాత నారా లోకేశే నాయకుడు: అచ్చెన్నాయుడు



అమరావతి: ఏపీ మంత్రి నారా లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయాలనే డిమాండ్లు ఏపీ రాజకీయాల్లో వేడి పుట్టించిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... డిప్యూటీ సీఎం అంశంపై నిర్ణయం ఎవరూ వ్యక్తిగతంగా తీసుకునేది కాదని చెప్పారు. పదవులైనా, ఎలాంటి నిర్ణయాలైనా కూటమి లోని మూడు పార్టీల పెద్దలు చర్చించుకుని నిర్ణయం తీసుకుంటారని... ఇందులో వ్యక్తిగత అభిప్రాయాలకు తావు లేదని అన్నారు. విశాఖలో ఈరోజు లోకేశ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా అచ్చెన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజలకు సేవ చేయాలనే రాజకీయాల్లోకి లోకేశ్ వచ్చారని అచ్చెన్నా యుడు కితాబిచ్చారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా లోకేశ్ చరిత్ర సృష్టించారని, 27 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు వేశారని, ప్రతి కరెంట్ స్తంభానికి లైట్లు ఏర్పాటు చేసి వెలుగులు నింపారని, ఎన్టీఆర్ సుజల స్రవంతి ద్వారా తాగునీరు అందించారని ప్రశంసించారు. ఎవరు వద్దన్నా, కాదన్నా టీడీపీకి చంద్రబాబు తర్వాత నాయకుడు నారా లోకేశేనని అన్నారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో టీడీపీ ఉండకూడదని కక్ష కట్టి వ్యవహరించారని అచ్చెన్నాయుడు మండిపడ్డారు. తమలాంటి వాళ్లు కూడా ఎంతో ఇబ్బంది పడ్డామని తెలిపారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని విమర్శించారు. ఏపీ కోల్పోయిన నమ్మకాన్ని ఏడు నెలల కూటమి పాలనలో తిరిగి తీసుకొచ్చామని తెలిపారు. ఏపీకి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని చెప్పారు.

## కుంభమేళాలో 10 కోట్లకు పైగా భక్తుల పుణ్యస్నానాలు: యూపీ ప్రభుత్వం



న్యూఢిల్లీ : ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో జరుగుతోన్న కుంభమేళాలో ఇప్పటి వరకు 10 కోట్లమంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. ప్రపంచ అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకకు దేశవిదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. ఈ మేరకు యూపీ ప్రభుత్వం ప్రకటించింది. గురువారం మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన పుణ్యస్నానాలపై ప్రభుత్వం ప్రకటనను విడుదల చేసింది. గురువారం రోజున మధ్యాహ్నం వరకు 30 లక్షల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు తెలిపింది.మకర సంక్రాంతి రోజు దాదాపు 3.5 కోట్ల మంది త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారని, 1.7 కోట్ల మంది పౌష్ పౌర్ణమ వేడుకల్లో పాల్గొన్నట్లు తెలిపింది. పండుగల వేళల్లో భక్తులు భారీగా తరలి వస్తుండటంతో పుణ్యస్నానాలు ఆచరించే ప్రదేశంలో భక్తుల సంఖ్యపై ప్రభుత్వం పరిమితులు విధించింది. మిగిలిన రోజుల్లో ఎలాంటి ఆంక్షలు అమల్లో ఉండవని వెల్లడించింది. కుంభమేళాకు ఈసారి 45 కోట్ల మంది భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా వేసింది. ఇప్పటి వరకు 10 కోట్లకు పైగా భక్తులు వచ్చారు. జనవరి 13న ప్రారంభమైన కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు జరగనుంది.

## అరకులో పాస్‌పోర్ట్ సేవా కేంద్రం ప్రారంభం.. గిరిజనులకు ఇక ఈజీగా పాస్‌పోర్ట్



అమరావతి: అల్లూరి సీతారామరాజు జిల్లాలోని గిరిజన ప్రాంతం అరకులో పోస్టాఫీస్ పాస్‌పోర్ట్ సేవా కేంద్రం (పీవోపీఎస్‌కే) ప్రారంభమైంది. తపాలా శాఖ సహకారంతో కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ నిన్న దీనిని ప్రారంభించింది. ఇది దేశంలోని 43వ పీవోపీఎస్‌కే కాగా, విశాఖపట్నంలోని రీజియన్ పాస్‌పోర్ట్ ఆఫీస్ (ఆర్‌పీవో) పరిధిలో ఎనిమి దవది. పాస్‌పోర్టు సేవా కేంద్రం ప్రారంభ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ గుమ్మ తనూజా రాణి, అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, పాస్‌పోర్ట్ సేవా ప్రోగ్రాం జాయింట్ సెక్రటరీ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖలోని చీఫ్ పాస్‌పోర్ట్ అధికారి డాక్టర్ కేజే శ్రీనివాస, ఇతర అధికారులు పాల్గొన్నారు. దేశంలోని పౌరులందరికీ పాస్‌పోర్ట్ సేవలు అందిం చాలన్న విస్తృత లక్ష్యంతో అరకులో ఈ పాస్‌పోర్ట్ సేవా కేంద్రాన్ని ప్రారంభిం చారు. మరీ ముఖ్యంగా దేశంలోని మా రుమూల, సుదూర ప్రాంతాల్లోని ప్రజలకు సేవలు అందించడమే లక్ష్యంగా దీనిని అందుబాటులోకి తీసుకొచ్చారు. అరకు లోయలోని గిరిజన ఆధిపత్యం కలిగిన అన్ని గ్రామాల ప్రజలు ఈ సేవలను విని యో ఓగించుకునే అవకాశం ఇప్పుడు చిక్కింది. అరకు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో అరకు, పాలకొండ, కురుపాం, పార్వతీపురం, పాడేరు ప్రాంతాలు ఉం డగా, రంపచోడవరం అరకు లోక్‌సభ నియోజకవర్గం కిందికి వస్తుంది. ఇప్పుడీ ప్రాంతాల ప్రజలకు పాస్‌పోర్ట్ సేవలు

## అస్సాం సర్కార్ పై సుప్రీం కోర్టు అగ్రహం .. సీఎస్‌కు నోటీసు



న్యూఢిల్లీ : అస్సాం ప్రభుత్వ తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మతియా తాత్కాలిక శిబిరంలో 270 మంది విదేశీయులను నిర్బంధించడానికి గల కారణాలు చెప్పకపోవడంపై సుప్రీం కోర్టు సీరియస్ అయింది. తదుపరి విచార ణకు అస్సాం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా హాజరుకావాలని జస్టిస్ అభయ్ ఎస్ ఓక్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్ లోపభూయి ష్టంగా ఉందని, తాము కోరిన వివరాలు అందులో లేవని బుధవారం జరిగిన విచా రణ సందర్భంగా ధర్మాసనం మండిపడింది. డిసెంబర్ 9న విచారణ సమయంలో విదేశీయుల నిర్బంధానికి గల కారణాలు తెలుపడంతో పాటు వారిని దేశం నుంచి పంపించి వేయడానికి తీసుకుంటున్న చర్యలు తెలియజేయాలని ధర్మాసనం ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ ఇందుకు ఆరు వారాల సమయం ఇచ్చింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన అఫిడవిట్‌లో ఆ వివరాలు ఏమీ లేవని, విదేశీయులను ఇంకా నిర్బంధ శిబిరాల్లోనే కొనసాగిం చేందుకు సరైన వివరణ ఇవ్వలేదని ధర్మాసనం పేర్కొంది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరి సరిగాలేదని ధర్మాసనం ఆక్షేపించింది.

## జిల్లాల పర్యటన వేళ జగన్ కీలక నిర్ణయం



అమరావతి: మాజీ ముఖ్యమంత్రి జగన్ కీలక నిర్ణయం తీసుకున్నా రు. ఈ నెలా ఖరు నుంచి జగన్ కార్య కర్తలతో సమావే శాలకు నిర్ణయించారు. ఇందు కోసం వారంలో మూడు రోజులు పార్లమెంటరీ నియోజకవర్గా ల వారీగా సమావేశం అవ్వనున్నట్లు ప్రకటించారు. ఇందుకు సంబంధించి షెడ్యూల్ పైన కసరత్తు జరు గుతోంది. ఇదే సమయంలో జిల్లా కమి టీలు.. నియోజకవర్గాల సమన్వ య కర్తల నియామకం పూర్తి చేయాలని డిసైడ్ అయ్యారు. కూటమి ప్రభుత్వం పైన పోరు బాట ప్రారంభించిన జగన్.. ఇక, రాష్ట్ర స్థాయి పోరాటాల దిశగా కసరత్తు చేస్తున్నారు.మాజీ సీఎం జగన్ ఇక జనంలోకి రావాలని నిర్ణయించారు. ఇందు కోసం ఈ నెల నాలుగో వారం నుంచి ముందుగా పార్లమెంటరీ జిల్లాల వారీగా ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో కేడర్ తో మమేకం కావాలని డిసైడ్ అయ్యారు. ఇక కార్యకర్తలకు తొలి ప్రాధాన్యత ఉంటుందని ఇప్పటికే జగన్ స్పష్టం చేసారు. ప్రస్తుతం జగన్ జిల్లాల పర్యటనల పైన షెడ్యూల్ సిద్ధం చేస్తున్నారు. ముందుగా సీమ జిల్లాల నుంచే ఈ పర్యటనలు ప్రారంభించాలని నిర్ణయించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి చివర వారం.. మార్చిలో నిర్వహించే అవకాశాన్ని ఈ షెడ్యూల్ ఖరారు వేళ చర్చకు వచ్చింది. షెడ్యూల్ ఫిక్స్ చేయటం పై జగన్ సూచనలు చేసినట్లు తెలుస్తోంది.ఇక, వరుసగా అన్ని నియోజకవర్గాల్లో కేడర్ తో సమావేశాలు ముగిసే లోగా అన్ని జిల్లాలు.. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పార్టీ క్షేత్ర స్థాయి నియామ కాలను పూర్తి చేయనున్నారు. ఇందు కోసం జిల్లాల పర్యటన సమయంలోనే నిర్ణయాలు తీసుకోనున్నారు. ఇప్పటికే పలు జిల్లాలకు కొత్త అధ్యక్షులను.. నియోజ కవర్గాలకు సమన్వయ కర్తలను నియ మిం చారు. ప్రభుత్వం పైన మూడు అంశా ల్లో పోరుబాట ప్రారంభించిన వైసీపీ విద్యా ర్థుల ఫీజు రీయంబర్స్ మెంట్ పైన పోరు బాట కు నిర్ణయించారు. తొలుత జనవరి 3న నిర్వహించాలని భావిం చగా.. ఈ నెల29వ తేదీకి వాయిదా వేసారు. ఇప్పు డు ఈ కార్య క్రమాన్ని మరోసారి వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకు న్నారు. విద్యార్థు లకు పెండింగ్ బకాయి లు విడుదల చేయాలనే డిమాండ్ తో విద్యార్థులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయా లకు వెళ్లి వినతి పత్రం ఇచ్చేలా ఈ పోరుబాట కార్యక్రమం ఖరారు చేసారు. ఇక, ప్రతీ బుధ, గురువా రం జిల్లాల్లో ప్రతీ పార్లమెంట్ లోని ఏడు నియోజకవర్గాలకు చెందిన పార్టీ నేతలు...కేడర్ తో సమావేశానికి వీలుగా ముందుగా రెండు జిల్లాల షెడ్యూల్ విడుదల పై కసరత్తు జరుగుతోంది. జగన్ ఎన్నికల్లో ఓటమి తరువాత ప్రకటించిన తొలి నిరసన కార్యక్రమం కావటంతో రాజకీయంగా ఆసక్తి కరంగా మారుతోంది.

## తదుపరి ఏపీ పోలీస్ బాస్ హరీశ్ కుమార్ గుప్తా



అమరావతి: ప్రస్తుత ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఏపీ పోలీస్ నూతన బాస్ ఎవరు అనే దానిపై చర్చ జరుగుతోంది. సీనియారిటీ జాబితా ప్రకారం ప్రస్తుతం అగ్నిమాపక శాఖ డీజీగా ఉన్న 1991 బ్యాచ్ ఐపీఎస్ అధికారి మాదిరెడ్డి ప్రతాప్ మొదటి స్థానంలో ఉం డగా, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ విభాగం డీజీగా బాధ్యతలు నిర్వహిస్తున్న 1992 బ్యాచ్ ఐపీఎస్ అధికారి హరీశ్ కుమార్ గుప్తా రెండో స్థానంలో ఉన్నారు. ఈ నేపథ్యంలో హరీశ్ కుమార్ గుప్తా నూతన డీజీపీగా నియమితులయ్యే అవకాశముందని వార్తలు వినబడుతున్నాయి. ప్రస్తుత డీజీపీ ద్వారకా తిరుమలరావే ఆర్టీసీ ఎండీగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నందున పదవీ విరమణ తర్వాత ఆయనను ఆ పోస్టులో కొనసాగించే అవకాశం ఉందని అంటున్నారు. హరీశ్ కుమార్ గుప్తా సార్వత్రిక ఎన్నికల సమయంలో కొన్ని రోజుల పాటు డీజీపీగా బాధ్యతలు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ద్వారకా తిరుమలరావు డీజీపీగా నియమితులయ్యారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# కొల్లేటి ప్రజల గోడు వినండి ...... మహాప్రభో

## బహిరంగ లేఖ రాసిన కొల్లేరు నేత రామరాజు మోరు



ఏలూరు సిటి,:)కొల్లేటి ప్రాంతంలో నివసిస్తున్న ప్రజల గోడు వినండి అంటూ కొల్లేరు నేత మోరు రామరాజు బహిరంగ లేఖ రాశారు.నమస్కారం ఏలూరు జిల్లా కలెక్టర్ కి, మూడు జిల్లాల ఫారెస్ట్ ఆఫీసర్లు సిఎఫ్ఓ, డిఎఫ్ఓ, లా అండ్ ఆర్డర్ ఏలూరు జిల్లా ఎస్పీకి, ప్రజాప్రతినిధు లకు ఎమ్మెల్యేలకు ఎంపీలకు మంత్రులకు అన్ని డిపార్ట్మెంట్ల వారికి .....అయ్యా కొల్లేటి తరపున మా రిప్రజెంటేషన్ మీకు ప్రింట్ ద్వారా విన్నవిస్తున్నాను అయ్యా మేము కొల్లేటిలో నివసిస్తున్న మనుషులం మా తాతలు తండ్రులు ఎన్నో సంవత్సర ముల క్రితం ఈ కొల్లేటి ప్రాంతంలో నివాసం ఏర్పరచుకొని వ్యవసాయం చేపలు వృత్తిగా ఎంచుకొని జీవిస్తున్నాం మా బాధలు చూసి ఆనాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు మా కొల్లేరు సందర్శించి మా బాధలు చూసి అక్కడ ప్రతి గ్రామానికి 40 ది ఎకరముల చొప్పున సొసైటీ ఏర్పరచి ఒక్కొక్క గ్రామానికి ప్రజలను బట్టి మూడు లేదా నాలుగు లేదా ఐదు సొసైటీలు ఏర్పాటు చేసి మా ప్రజల చేత మట్టి తవ్వించి చెరువు గట్టున నిర్మాణం చేయించారు. ఆ మట్టి పని చేయలేక కొంతమంది చాలా బాధలు పడ్డారు అయితే ఆనాటి గవర్నమెంట్ బలవంతం చేసి ప్రజలను పోలీస్ స్టేషన్లలో అరెస్టులు చేసి చెరువులను తవ్వించినారు. ఆనాటి నుండి కొన్ని సంవత్సరములు కొల్లేటిలో నివసిస్తున్న ప్రజలు కొంత సుఖసంతోషాలతో పిల్లలను చదివిస్తూ ఆనందంగా జీవిస్తున్న సమయంలో పిడుగు లాంటి వార్త.... పర్యావరణం పరిరక్షణ క్రింద 120 జీవో తీసుకువచ్చారు. ఆనాటి ప్రభుత్వం మాపై దయాదాక్షణ్యాలు లేకుండా ఇరాన్ దేశంలో రామ్ సార్ అనే పట్టణంలో ప్రపంచ దేశాల పొల్యూషన్ పేరుతో జరుగుతున్న ఆ సభలో మన ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అధికారులు..... పాలించే పాలకులు మంచినీటి సరస్సు కొల్లేరు ఉన్నది ప్రపంచ పర్యావరణం క్రింద కొల్లేటి సరస్సును ఇస్తాము అని చెప్పి సంతకాలు చేసియున్నారు. కొల్లేటిలో నివసిస్తున్న ప్రజలు ఎలా బ్రతుకుతారు అని ఆలోచన లేకుండా మా జీవితాలలో నిప్పులు పోశారు. ఇది ఎంత అన్యాయం.... ఇలా కొంత కాలం జరిగిపోయినది మా జిల్లాకు కలెక్టర్ లవ్ అగర్వాల్, కృష్ణా జిల్లాకు నవీన్ మిట్టల్ అనే ఆఫీసర్లు మా కొల్లేటి ప్రజల జీవితాలలో విషం చిమ్మి బాంబులతో, ప్రొక్లైన్లతో, బుల్డోజర్లతో, కూలీలతో మా జీవనోపాధిని దెబ్బతీశారు, ధ్వంసం చేశారు. అదేమని మేము ప్రశ్నిస్తే సుప్రీంకోర్టు ఆర్డర్, ప్రజాప్రతినిధుల ఆర్డర్ అని చెప్పి చాలా అన్యాయం చేశారు. ఇది ఏమని ప్రశ్నిస్తే పోలీసులతో లాఠీలతో దెబ్బలు కొడుతూ అరెస్టులు చేసి మా ప్రజలను చిందరవందర చేసి మా బ్రతుకులను బుగ్గిపాలు చేసి మా పిల్లల చదువులను మా ఆడపడుచులు బాధలు వర్ణనాతీతం. హాస్పిటల్, స్కూల్స్, రహదారులు లేకుండా రహదారులపై చెక్ పోస్టులు పెట్టి ఈనాటికి మమ్ములను వేధింపులకు గురి చేస్తున్నారు. ఇది చాలా అన్యాయం విన్నవించడానికి సరైన ప్రజాప్రతినిధులు మా కొల్లేటిలో లేరు ఒకవేళ ఉన్న చిన్న చిన్న పదవులు మాత్రమే వాటి వల్ల ప్రజలకు మేలు జరుగదు ఎలక్షన్లు వస్తే మీకు మనిషికి ఎకరం కొల్లేటిలో పట్టా ఏర్పాటు చేసి మీ బ్రతుకులకు మేము భరోసా ఇస్తాము అని చెప్పి కల్లబొల్లి మాటలతో ఓట్లు వేయించుకుని మా ప్రజల యొక్క బాగోగులు చూడటం లేదు. ఇది ఎప్పటినుండో ప్రతి పార్టీల లీడర్లు చెబుతున్న మాటలు నమ్మి మోసపోయిన మా కొల్లేటి ప్రజలు ఇది ఎంతవరకు న్యాయము సుప్రీంకోర్టు న్యాయమూర్తులారా, హైకోర్టు న్యాయమూర్తులారా, జిల్లా కోర్టు న్యాయమూర్తులారా కొల్లేటి ప్రజల ఆకలి కేకలను అవగాహన చేసుకోండి మేము కూడా మీలాంటి మనుషులమని అర్థం చేసుకోండి, ఇక్కడ ఎవ్వరికి ఏదీ శాశ్వతం కాదు కానీ పాలకులు న్యాయమూర్తులు, ఆఫీసర్లు మా గోడును మీరు విని మాకు మీ మంచి మనసుతో మాకు న్యాయం చేసిన తరువాత పక్షులను రక్షించండి చెప్పుకోవటా నికి ఇంకా ఎంతో ఉంది. కానీ మీరు ఎంత పెద్ద మ్యాటరు చదవరు అని కొంతవరకు మీకు తెలియజేస్తున్నాను. నాకు చేపల వృత్తి లేదు కానీ ఇక్కడ నివసిస్తున్న ప్రజల బాధలు కొల్లేటి బిడ్డగా నేను బాధలు పడుతున్నాను అందుకు నాకు తెలుసు నేను పైన తెలిపిన వివరాల ప్రకారం మా జీవనోపాధికి తాతల ముత్తాతల నుండి సంపాదించుకున్న జిరాయితీ పట్టా భూములను రైతులకు ఇచ్చి సొసైటీ భూములను ఆ గ్రామాల ప్రజలకు ఇచ్చి మిగిలిన భూమిని బడుగు బలహీన వర్గాలకు ఎకరం చొప్పున ఇచ్చి మిగిలిన 30 వేల ఎకరాలను ప్రభుత్వం పక్షుల కేంద్రాలకు తీసుకొని న్యాయం చేయవలసినదిగా కోరుతున్నా.... కొల్లేటి ప్రజల తరపున కొల్లేటి ప్రజల గోడు విన్నవిస్తున్నాను.... నేను చెప్పినవి నిజం కాకపోతే నన్ను ఉరిశిక్ష వేయండి... ఇందుకు నేను సిద్ధంగా ఉన్నాను నమస్కారములతో మీ కొల్లేటి బిడ్డ రామరాజు మోరు

# నిర్లక్ష్యం వద్దు - నిండు జీవితమే ముద్దు

## దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వ్యాఖ్య




ఏలూరుజనవరి 23 :ఏలూరులో రవాణా శాఖ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ రహదారి భద్రతా మాసోత్సవలు-2025 కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, ఏలూరు మేయర్ షేక్ నూర్జహాన్ సహా పలువురు ప్రజా ప్రతినిధులు - జెండా ఊపి అవగాహన ర్యాలిని ప్రారంభించిన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, రవాణా శాఖ అధికారులు - ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, పలు సంస్థల




ప్రతినిధులుఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ "రహదారులపై జరిగే ఎన్నో ప్రమాదాలకు స్వల్ప నిర్లక్ష్యాలే కారణాలై ఆ కుటుంబాలకు పెను నష్టాన్ని కలగజేస్తున్నాయని, అందువల్ల రహదారులపై ప్రయాణించేటప్పుడు ప్రతి ఒక్కరు కూడా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపడం, అతివేగంగా నడపడం నిర్లక్ష్య ధోరనిలో వాహనాలు నడుపుతూ ఇతరుల ప్రమాదాలకు కారణాలు కావడం వంటివి చేయకుండా రవాణా శాఖ అధికారులు తెలిపినట్లు రోడ్డు భద్రతా నియమాలను, జాగ్రత్తలను పాటిస్తూ ప్రతి ఒక్కరు కూడా తమ నిండు అయిన జీవితాన్ని జీవించాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వాహనదారులకు ప్రయాణికులకు ఈ సందర్భంగా సూచించారు...

# యువత వివేకానందుని బోధనలను అనుసరించాలి

## పురస్కార బహూకరణ సభలో ఎమ్మెల్యే నల్లమిల్లి




అనపర్తిట యువత తన వ్యక్తిత్వ నిర్మాణానికి, పరిపూర్ణ నైపుణ్యతను సాధించడానికి వివేకానందుని ఆలోచనలను ఆకాంక్షలను ఆకళింపు చేసుకుని ముందుకు సాగాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ప్రతి సంవత్సరం అనపర్తి రామకృష్ణ సేవా సమితి వివిధ రంగాల్లో ప్రతిభను కనబరిచిన మహామహులకు స్వామి వివేకానంద జీవన సాఫల్య పురస్కారాల బహుకరణ సభలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. గురువారం అనపర్తి మండలం దుప్పలపూడి లో ఆర్.వి.ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన పురస్కారాల బహూకరణ సభలో రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మహనీయుడు స్వామి వివేకానంద భావజాలాన్ని అనపర్తి ప్రాంతంలో అందరికీ అందజేయాలని లక్ష్యంతో అనపర్తి రామకృష్ణ సేవా సమితి చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. అమెరికా దేశంలోని చికాగో పట్టణంలో ఆరోజు స్వామి వివేకానంద చేసిన ప్రసంగమే భారతదేశాన్ని అగ్రదేశాల సరసన నిలబెట్టిందన్నారు. మరో అతిథిగా విచ్చేసిన శ్రీరామకృష్ణ మఠం మరియు మిషన్, రాజమహేంద్రవరం అధ్యక్షులు స్వామి పరిజ్ఞేయానందజీ మహరాజ్ మాట్లాడుతూ ఈ సమాజంలో జీవిస్తున్నందుకు ప్రతి ఒక్కరూ సమాజాభివృద్ధికి ఎంతో కొంత ఇవ్వాలన్నారు. మానవునికి సేవలు అందిస్తే భగవంతునికి సేవ చేసినట్లేనని, ప్రస్తుత సమాజం గుడిలో ఉండగా భక్తులుగాను బయటకు వస్తే డాకు మహారాజు లాగాను వ్యవహరిస్తున్నారన్నారు. స్వామి వివేకానంద పేరుతో అనపర్తి రామకృష్ణ సేవా సమితి ఇస్తున్న అవార్డులు ఆ స్ఫూర్తి దాతలు చేసిన సేవలకు ప్రతిరూపమని పేర్కొన్నారు. స్వామి వివేకానంద ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ స్వామి వివేకానంద తన భావజాలంలో పుటంకించిన నాలుగు మంచి లక్షణాలను మీ ముందు ఉంచుతాం అన్నారు. అందులో ఒకటి శరీరానికి శిక్షణ అవసరమని, అదేవిధంగా మనసుకు కూడా శిక్షణ కావాలని, మనకున్న పరిజ్ఞానం మేరకు అందుబాటులో ఉన్న పుస్తకాలను చదివి బుర్రలో జ్ఞానాన్ని నింపుకోవాలని, మనిషి సంఘ జీవి గనుక సమాజంలో సానుకూల దృక్పథంతో మసులుకోవాలని వివేకానందుడు సూచించాలన్నారు. ఆ మహనీయుని బోధనలు ఆనాడు జరిగిన స్వాతంత్ర్య పోరాటాన్ని కూడా ప్రభావితం చేశాయన్నారు. చదివిన విద్యాసంస్థలకు ముఖ్య అతిథిగా వెళ్లాలని, మీ సంతకాలు ఆటోగ్రాఫర్లుగా ప్రజల్లోకి వెళ్లాలని మీరు కుట్టించుకునే




చప్పట్ల జయజయ ధ్వానాలు మిమ్మల్ని ఉన్నత స్థాయిలో కూర్చోబెడతాయన్నారు. మనిషి తన మనస్సును ఆధీనంలో ఉంచుకోగలిగినట్లయితే ఈ సమాజంలో దేన్నైనా సాధించవచ్చు అన్నారు. మానవజాతిని మరమ్మత్తు చేయడానికి ఆ మహనీయుడు స్వామి వివేకానంద భారతదేశంలో జన్మించారన్నారు. ఆయన ద్వారా ఈ దేశానికి ఎంతో కీర్తి లభించిందన్నారు. స్వామి వివేకానందఎక్లెన్స్ అవార్డ్ గ్రహీత రాధామనోహర్ దాస్ ప్రభూజీ మాట్లాడుతూ సమాజంలోని ప్రజలకు దేశభక్తి దైవభక్తితోనే కొన్ని కొన్ని ఇబ్బందులు ఉంటాయన్నారు. మానవుడు సినిమాల కోసం వెంపర్లాడకూడదని మన జీవితాన్ని మరొకడు సినిమా తీసేస్తాయికి మన వ్యక్తిత్వాలు ఎదగాలన్నారు. మనిషి సమాజంలో బలంగా ఉండాలన్నారు. శారీరక మానసిక ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో బలంగా నిలవాలన్నారు. ఈ దేశంలో ఈ ప్రపంచంలో మాతృభూమి మాతృభాష మాతృ మతాలతో విశేష ప్రయోజనాలు ఉంటాయన్నారు. వివేకానంద జీవన సాఫల్య పురస్కార గ్రహీత పూర్వపు ఉపసభాపతి అవనిగడ్డ ఎమ్మెల్యేమండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ ఈ జాతికి గతి గమ్యం లేని సమయంలో వివేకానందుడు దీపపు స్తంభములా నిలచి దిశ నిర్దేశమయ్యారన్నారు. మాతృభాష తోనే ఏదైనా సాధించవచ్చునని వివేకానంద ఆలోచనలతో తానెప్పుడూ ఏకీభవిస్తూనే ఉంటానని మాతృభాష మృత భాష కాకూడదని లక్ష్యంతో తెలుగు భాష ఉద్యమానికి నాయకత్వం వహించానన్నారు. మాతృభాషను రక్షించుకోవాలంటే వివేకానందుని భావజాలంతో ఉన్న రచనలను ప్రతి విద్యార్థి అవపోసన పట్టాలన్నారు. వివేకానందుని భావజాలం ఎవరైతే అర్థం చేసుకోగలరు వారి బుర్రలో తెలియని శక్తి నిక్షిప్తమవుతుందన్నారు. మరో అవార్డు గ్రహీత చిలుకూరి బాలాజీ దేవస్థానం ప్రధాన అర్చకులు సి.ఎస్ రంగరాజన్ మాట్లాడుతూ తాను ఈ అవార్డులకు దూరంగా ఉన్నానన్నప్పటికీ స్వామి వివేకానంద పేరుతో ఇస్తున్న ఈ అవార్డును తిరస్కరించలేకపోయానని వెలుగునిచ్చిన గొప్ప ధీరోధాతుడు మహనీయుడు వివేకానందుడేనన్నారు. గురూపదేశంతో నడుచుకు ంటున్న గొప్ప సంప్రదాయం ఏ దేశంలోనూ లేదని ఇది ఒక భారతదేశానికే దక్కుతుందన్నారు. మరో జీవన సాఫల్య పురస్కార గ్రహీత ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ సలహాదారు,బ్యారేజీల నిపుణులు నాగినేని కన్నయ్య నాయుడు మాట్లాడుతూ ప్రస్తుతం నడుస్తున్న పోటీ తత్వంలో ఎదురొడ్డి నిలబడడానికి క్రమశిక్షణ చాలా అవసరమని, ఆధ్యాత్మికత జ్ఞానంతో కలిసి ముందుకు సాగితే విజయం మీ వసమవుతుందన్నారు. తాను భారత దేశంలో 550 డ్యాములకు స్ట్రక్చర్ ఇంజనీరింగ్ చేసానన్నారు. సాంకేతికపరమైన ఇంజనీరింగ్ శాఖకు సంబంధించి అవార్డులను అందుకున్నానని ఎంతటి గొప్ప బృహత్తరమైన అవార్డును అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని రామకృష్ణ సేవా సమితికి రుణపడి ఉంటాను అన్నారు. రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు పడాల సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అమ్మిరెడ్డి ఆయిల్




అదినేత సబ్బిళ్ళ అమ్మిరెడ్డి, రామచంద్ర పేపర్ బోర్డ్ అధినేత మేడపాటి రామలింగారెడ్డి, అనపర్తి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మనోజ్ రెడ్డి, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు కర్రి వెంకటరెడ్డి, ఈస్టర్న్ ప్రాజెక్ట్ కమిటీ ఉపాధ్యక్షులు తమలంపూడి సుధాకర్ రెడ్డిలు ఈ ఈ సభను స్వామి వివేకానంద మఠం సభ్యులు ముడే ప్రసాద్, సమితి ప్రముఖులు నల్లమిల్లి సుబ్బారెడ్డి, మల్లిడి సురేందర్ రెడ్డి, మల్లిడి శ్రీనివాసరెడ్డి (లెఫ్ట్) ప్రముఖులు పాల్గొన్నారు.

# ఘనంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలు




సీతానగరం:రాష్ట్ర విద్యాశాఖ మంత్రి మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలు గురువారం రాజనగరం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. నియోజవర్గం మాజీ ఎమ్మెల్యే, సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ తనయుడు టిడిపి యువ నేత పెందుర్తి అభిరామ్ సారధ్యంలో నియోజకవర్గంలో జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ముందుగా స్థానిక కోరుకొండ శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో అభిరామ్ ప్రత్యేక పూజలు జరిపారు. రాష్ట్ర మంత్రి లోకేష్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని పూజలు నిర్వహించారు. అనంతరం నిడిగట్ల, గాడాల, మధురపూడి, దివాన్ చెరువు, తదితర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నోట్ బుక్ లు , పెన్నులు అభిరామ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకేష్ పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకొని విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. కార్పొరేట్ విద్యాలయాలకు ధీటుగా ప్రభుత్వ విద్యాలయాల్లో విద్యార్థులు కూడా ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని అభిరామ్ పేర్కొన్నారు. ఐటీ శాఖ, విద్యాశాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ అభివృద్ధికి లోకేష్ ఎనలేని కృషి చేస్తున్నారని, ఆయన అనుచరులుగా తమ వంతు తోడ్పాటును అందిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. అన్న లోకేష్ ని స్ఫూర్తిగా జీవితాంతం ఆయన వెంటే నడుస్తామని అభిరామ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు తెలగంశెట్టి శ్రీనివాస్, మింగి లక్ష్మీనారాయణ, కట్టా సత్తిబాబు, పెంటకోట శివ, నాగ రమేష్, తిరుమలనాధుని సూరిబాబు, అడ్డాల సత్తిబాబు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, పెందుర్తి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన నారా లోకేష్ జన్మదిన వేడుకలు: బొడ్డు వెంకటరమణ చౌదరి

సీతానగరం: రాజానగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ అలాగే రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో పెద్దఎత్తున టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో భారీ స్థాయిలో బ్లడ్ బ్యాంక్ ను ప్రారంభించినారు. అధిక సంఖ్యలో యువకులు ఈ సందర్భంగా రక్తదానం చేసినారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ కె.ఎస్ జవహర్ చేతులమీదిగా కేక్ కట్ చేయించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. స్వయంగా తానే బ్లడ్ డోనేట్ చేసి నాయకులు కార్యకర్తలకు స్ఫూర్తి దాయకంగా నిలిచిన బొడ్డు వెంకటరమణ చౌదరి .బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ యువగళం పాదయాత్రతో టిడిపి ను అధికారంలోకి తీసుకువచ్చి తండ్రికి తగ్గ తనయుడు అని నిరూపించారని 226 రోజులు, 3,132 కిమీ పాదయాత్రతో. ప్రజల సమస్యల కోసం నిరంతర కృషి చేసి.విజయం సాధించి యువగళం తో జన హృదయాలు గెలిచి, తెలుగుదేశం పార్టీ ఆశాకిరణమై ఎదిగి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తున్న నారా లోకేష్ బాబు కి జన్మదిన శు భాకాంక్షలు అని తెలియజేసారు. మరి ముఖ్యంగా



ఈరోజు నిర్వహించిన బ్లడ్ బ్యాంక్ కు బ్లడ్ డోనట్ చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున హృదయపూర్వక శుభాకంక్షలు అని తెలిపారు.తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ కె.ఎస్ జవహర్ మాట్లాడుతూ యువనాయకుడిగా ఎంతో పేరు సంపాదించుకున్న నారా లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు యువగళం తో తన సత్తా ఏంటో నిరూపించారు. అని జన హృదయాలు గెలిచి టీడీపీ కి ప్రాణం పోశారని ఇటీవల కాలం లో కోటి సభ్యత్వాలు నమోదు చేసి నాయకులకు కార్యకర్తలకు భరోసా కల్పించి టీడీపీ పార్టీ పూర్వవైభవం తీసుకొచ్చారని చెప్పారు. రాజానగరం లో లోకేష్ జన్మదిన వేడుకలో పాల్గొనటం చాల సంతోషంగా ఉంది అని కార్యకర్తలకు చాల ఉత్సహంగా బ్లడ్ డొనేట్ చేయడం శుభ సుచికం అని చెప్పారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ పరిశీలకులు రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు నియోజకవర్గ నాయకులు కొత్తపల్లి ఆశిష్ లాల్ టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఏపీ మాకు పోటీనే కాదు: అమరావతి చింత అసలే లేదు: మాదంతా వేరే లెవెల్- రేవంత్ రెడ్డి




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన దావోస్ పర్యటన.. అద్భుత ఫలితాలను అందిస్తోంది. భారీ విస్తృతంగా భారీ పెట్టుబడులను సాధిస్తోంది. పలు కీలక రంగాల్లో ఆయా సంస్థలతో ప్రభుత్వం పరస్పర అవగాహన ఒప్పందాలను కుదుర్చుకుంటోంది.

**మరో ఐటీ సెంటర్..**

ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని గోపనపల్లిలో కొత్తగా మరో ఐటీ సెంటర్ నెలకొల్పనుంది. దీంతో అదనంగా 5,000 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయి. దావోస్‌లో ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు సందర్భంగా విప్రో ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రిషద్ ప్రేమ్‌జీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమావేశమయ్యారు. అనంతరం ఈ కీలక ప్రకటన విడుదల చేశారు.

**పొరుగు రాష్ట్రాలు పోటీనే కాదు..**

ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మనీ కంట్రోల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్‌కు ప్రత్యేకంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడారు. పలు అంశాలను ప్రస్తావించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే విషయంలో పొరుగు రాష్ట్రాలు తనకు పోటీనే కాదని రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. తోటి రాష్ట్రాలతో పోటీ పడదలచుకోలేదని స్పష్టం చేశారు.

**న్యూయార్క్, టోక్యో..**

న్యూయార్క్, టోక్యో లేదా సింగపూర్ వంటి నగరాలతో పోటీ పడదలచుకున్నానని ఆయన వివరించారు. అందుకే మల్టీ నేషనల్ కంపెనీలను రాష్ట్రానికి ఆహ్వానిస్తోన్నానని పేర్కొన్నారు. గ్రీన్ ఎనర్జీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, రక్షణ రంగ పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నాలు చేస్తోన్నానని చెప్పారు.

**పెట్టుబడులకు సురక్షితం..**

ఏపీ, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలు పెట్టుబడులను ఆకర్షించడంలో ముందంజలో ఉంటోన్నాయని, తెలంగాణ ప్రత్యేకత ఏమిటంటూ అడిగిన ప్రశ్నకు రేవంత్ రెడ్డి సమాధానం ఇచ్చారు. పెట్టుబడులు పెట్టడానికి హైదరాబాద్ ఎంతో సురక్షితమైన ప్రదేశమని రేవంత్ రెడ్డి చెప్పారు.

**తొలి ప్రాధాన్యత..**

తెలంగాణ అంటేనే వ్యాపారాత్మక రాష్ట్రమని, భారత్‌లో ఎవరైనా పెట్టుబడులు పెట్టాలనుకుంటే తొలి ప్రాధాన్యత తెలంగాణ, హైదరాబాదేనని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఎంతోమంది నిపుణులు, అద్భుతమైన విద్యా వ్యవస్థ అక్కడ ఉందని, పైగా భారత్‌కు హైదరాబాద్ కేంద్ర బిందువుగా ఉంటోందని అన్నారు. అంతర్జాతీయంగా అద్భుత కనెక్టివిటీని హైదరాబాద్ కలిగివుందని చెప్పారు.

**డిఫెన్స్, గ్రీన్ ఎనర్జీ, సెమీకండక్టర్ల రంగాలు..**

డిఫెన్స్, గ్రీన్ ఎనర్జీ, సెమీకండక్టర్ల రంగాలకు చెందిన పెట్టుబడులపై తాము దృష్టి సారించామని రేవంత్ రెడ్డి అన్నారు. ఐటీ, ఫార్మారంగాల్లో ఇప్పటికే అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడానికి శ్రమిస్తోన్నామని, ఈ క్రమంలోనే అధిక పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా అప్పులను పూడ్చుకోవచ్చనీ అన్నారు.

**అమరావతి..హైదరాబాద్‌తో పోటీ**

ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సైబరాబాద్, హైటెక్ సిటీ, మదాపూర్ వంటివి అభివృద్ధి చెందాయని, ఇప్పుడు అదే చంద్రబాబు హయాంలో అమరావతి కూడా ఆ స్థాయిలో అభివృద్ధి చెంది హైదరాబాద్‌తో పోటీ పడుతుందని భావిస్తున్నారా? అంటూ అడిగిన ప్రశ్నకు రేవంత్ రెడ్డి- నో అంటే సమాధానం ఇచ్చారు.

**ఏ మెట్రో సిటీ కూడా..**

ఏపీకి హైదరాబాద్ లేదని, తమ రాష్ట్రానికి ఉందని గుర్తు చేశారు. హైదరాబాదే తన ప్రధాన బలమని తేల్చి చెప్పారు. ఐఎస్‌బీ వంటి అత్యున్నత విద్యా సంస్థలు హైదరాబాద్‌లో ఉన్నాయని చెప్పారు. ఒక్క అమరావతి అనే కాకుండా- ముంబై, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, కోల్‌కత వంటి ఏ మెట్రోపాలిటన్ సిటీ కూడా హైదరాబాద్‌తో పోటీ పడలేదని స్పష్టం చేశారు.

# లోకేష్‌కు ప్రమోషన్ ఎప్పుడో తేల్చేసిన చంద్రబాబు..!



అమరావతి :ఏపీ రాజకీయాల్లో ఆసక్తి కర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మంత్రి లోకేష్ ను డిప్యూటీ సీఎం చేయాలంటూ టీడీపీ నేతల డిమాండ్ కొత్త వివాదానికి కారణమైంది. టీడీపీ - జనసేన మధ్య ఈ అంశం పైన పెద్ద దుమారమే చెలరేగింది. ఆ తరువాత రెండు పార్టీల నాయకత్వం ఈ అంశం పైన స్పందించవద్దని స్పష్టం చేయటంతో... వివాదం ముగిసింది. ఇక, ఇప్పుడు లోకేష్ కు డిప్యూ టీ సీఎం గా అవకాశం పైన ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టత ఇచ్చారు. లోకేష్ ప్రమోషన్ పైన ఆసక్తి కర వ్యాఖ్యలు చేసారు.

**చంద్రబాబు క్లారిటీ**

ముఖ్యమంత్రి చంద్రబాబు తన కుమారుడు... మంత్రి లోకేష్ డిప్యూటీ సీఎం కావాలనే అంశం పైన కీలక విశ్లేషణ చేసారు. వ్యాపారం, సినిమాలు, రాజకీయం, కుటుంబం.. ఏ రంగమైనా వారసత్వం అనేది మిథ్య అని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. చుట్టూ ఉన్న పరిస్థితి ల కారణంగా అవకాశాలు వస్తాయని.. ఎవరైనా వాటిని అందిపుచ్చుకుంటేనే రాణించగలరని చంద్రబాబు తేల్చి చెప్పారు. తమ కుటుంబం 33 ఏళ్ల క్రితం వ్యాపారం ప్రారంభించామని.. లోకేష్ కు వ్యాపారం అయితే తేలిక అని చెప్పుకొచ్చారు. కానీ, లోకేష్ ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యం తో రాజకీయాల్లోకి వచ్చారని వివరించారు.

**వారసత్వం అర్హత కాదు**

ఏ రంగమైనా విజయాన్ని సాధించాలంటే కేవలం వారసత్వం మీద ఆధారపడటం కష్టమని చంద్రబాబు స్పష్టం చేసారు. వ్యాపారం, సినిమా, రాజకీయాలు, కుటుంబ వ్యవహారాలు వంటి ఏ రంగమైనా కేవలం వారసత్వంతోనే ఎవరూ విజయాలను సాధించలేరని చంద్రబాబు విశ్లేషిం చారు. లోకేష్ రాజకీయాల్లోకి వచ్చి ప్రజల సమస్యలపై దృష్టి పెట్టడంలో ప్రత్యేకంగా ముందుకు వచ్చారని చంద్రబాబు ప్రశంసించారు. అతని కృషి, నిబద్ధత వల్లే ఆయన తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. కేంద్ర మంత్రి అవ్వాలనే ఉద్దేశం తనకు లేదని తేల్చేసారు.

**కేంద్ర మంత్రిగా వెళ్లను**

ఏపీలో ప్రజలు ఇచ్చిన బాధ్యత పైనే తాను ఆలోచన చేస్తున్నానని స్పష్టం చేసారు. తమ పాలనలో రాజకీయ కక్ష్యకు అవకాశం ఉండదని చెప్పుకొచ్చారు. జగన్ మరోసారి అధికారంలోకి వస్తారా అనే ప్రశ్నకు చంద్రబాబు ఆసక్తి కర సమాధానం ఇచ్చారు. ఎవరైనా ఒకసారే మోసం చేయగలుగుతారని చెప్పుకొచ్చారు. ఇప్పుడు చంద్రబాబు చేసిన వ్యాఖ్యల ద్వారా ప్రస్తుతం లోకేష్ డిప్యూటీ సీఎం అంశానికి ముగింపు ఇచ్చినట్లుగానే భావిస్తున్నారు. ఇక, ఢిల్లీ నుంచి తిరుగు ప్రయాణంలో చంద్రబాబు ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసే అవకాశం ఉంది.

# పంచాయతీలపై పవన్ మార్క్-కీలక మార్పు-ఏప్రిల్ నుంచి అమలు..!



అమరావతి :ఏపీలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన శాఖపై తన ముద్ర చూపించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా పంచాయతీల బలోపేతంతో పాటు గ్రామ స్వరాజ్యం సాధన కోసం పలు నిర్ణయాలు తీసుకు ంటున్నారు. ఇదే క్రమంలో తాజాగా మరో నిర్ణయం తీసుకున్నారు. సచివా లయాల ప్రక్షాళన తర హాలో పంచా యతీ ల్లో నూ మార్పులు తీసు కురా వాలని నిర్ణయి ంచ ారు. అలాగే దీన్ని అమల్లో పెట్టే శారు.రా ష్ట ంలోని పంచాయతీల్ని బలోపేతం చేసేందుకు నిధులు ఇస్తున్న కూటమి సర్కార్.. అలాగే పాలనా పరంగా చే యాల్సిన మార్పుల్ని కూడా వేగంగా చేసేస్తోంది. ఇం దులో భాగంగా ఇప్పటివరకూ మూడు పంచాయతీలకు ఒక సెక్రటరీ విధానం స్థానంలో ప్రతీ పంచాయతీకి ప్రత్యేకంగా కార్యదర్శి ఉండేలా నిర్ణయం తీసుకున్నారు. దీన్ని వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అంటే ఏప్రిల్ నుంచే అమల్లోకి తీసుకు రాబోతున్నారు.గత ప్రభుత్వంలో పంచాయతీల్లో క్లస్టర్ వ్యవస్థను అమల్లోకి తెచ్చారు. దీంతో పాటు గ్రామ సచివాలయాల్ని ఏర్పాటు చేశారు. వీటి వల్ల గ్రామ స్దాయిలో గందరగోళం పెరిగింది. దీన్ని క్లియర్ చేసేందుకు క్లస్టర్ విధానంలోనూ మార్పులు తీసుకురావాలని పవన్ కళ్యాణ్ నిర్ణయించారు. ఈ మేరకు అధికారులకు తాజాగా ఆదేశాలు ఇచ్చారు. ఇందులో భాగంగానే రెండు, మూడు పంచాయతీలకు ఉన్న ఒక కార్యదర్శి స్థానంలో ప్రతీ పంచాయతీకి కార్యదర్శి ఉండేలా చూస్తారు.క్లస్టర్ విధానంలో పంచాయతీ కార్యదర్శుల పని విభజన సరిగా లేదు. దీంతో ఒకరిపై పని భారం ఎక్కువగా ఉంటే ఇంకొందరిపై తక్కువగా ఉంది. దీన్ని సరి చేసి జనాభా ఆధారంగా క్లస్టర్ వ్యవస్థలో మార్పులు తెస్తారు. అప్పుడు జనాభా ఎక్కువగా ఉంటే పంచాయతీలపై గ్రేడ్ 1 నుంచి ప్రారంభించి తక్కువగా ఉండే పంచాయతీలకు వచ్చే సరికి గ్రేడ్ 5 కార్యదర్శుల వరకూ నియమిస్తారు. తద్వారా స్థానికంగా ఉండే తాగునీరు, విద్యుత్, పారిశు ద్ధ్యం వంటి సమస్యలు అధిగమించే అవకాశం ఉంది.

# లోకేష్ పుట్టినరోజు... ఒకరిని మించి ఒకరు భువనేశ్వరి, బ్రాహ్మణి ఆసక్తికర పోస్టులు!



అమరావతి : ఏపీ మంత్రి, ఏపీ సీఎం చంద్రబాబు తనయుడు నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా రాజకీయ ప్రముఖుల నుండి, తెలుగుదేశం పార్టీ శ్రేణుల నుండి ఆయనకు జన్మదిన శు భాకాంక్షలు తెలుపుతున్నారు. లోకేష్ పుట్టినరోజు సందర్భంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు తమ తమ నియోజకవర్గాలలో బర్త్ డే సెలబ్రేషన్స్ చేస్తున్నారు.

**లోకేష్ పుట్టినరోజు**

ఇక ఇదే సమయంలో మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఆయన తల్లి భువనేశ్వరి, భార్య బ్రాహ్మణి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా లోకేష్ పట్ల తమ ప్రేమని వ్యక్తం చేస్తూ పోస్టులు పెట్టారు. ఇక లోకేష్ తల్లి భువనేశ్వరి లోకేష్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ పోస్ట్ పెట్టారు.

**భువనేశ్వరి ట్వీట్**

మన రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు పెట్టుబడుల కోసం దావోస్ లో వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో పాల్గొంటున్న నీకు నా ఆశీస్సులు ఉంటాయి అని ఆమె పేర్కొన్నారు. ఈ ఏడాది కూడా నీకు విజయం, అంతులేని ఆనందంతో నిండి ఉండాలని కోరుకుం టున్నాను అని ఆల్ ది బెస్ట్ నాన్న అంటూ భువనేశ్వరి ట్వీట్ చేశారు. ఇక లోకేష్ తో కలిసి దిగిన ఒక ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేశారు.

**బ్రాహ్మణి ఆసక్తికర ట్వీట్**

లోకేష్ పుట్టినరోజు సందర్భంగా బ్రాహ్మణి కూడా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నాపై మీ ప్రేమ అంకితభావానికి కృతజ్ఞురాలిని అని పేర్కొన్న బ్రాహ్మణి మీరు చేసే ప్రతిపనికి నేను చాలా గర్వపడుతున్నాను. ముఖ్యంగా ఈరోజు మీరు వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో మన రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్నందుకు ఈ సంవత్సరం కూడా మీకు అద్భుతంగా ఉండాలని కోరుకుంటున్నాను. హ్యాపీ బర్త్ డే లవ్ ఆఫ్ మై లైఫ్ అని బ్రాహ్మణి పోస్ట్ చేశారు.

**పుట్టినరోజున దావోస్ లో బిజీబిజీగా లోకేష్**

ఇక లోకేష్ పుట్టినరోజు సందర్భంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు మంత్రులు నేతలు పెద్ద ఎత్తున ఆయనకు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఇక మరోవైపు దావోస్ పర్యటనలో లోకేష్ దూసుకు పోతున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా లోకేష్ వివిధ రంగాల ప్రముఖులతో భేటీ అయ్యి చర్చలు జరుపుతున్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టవలసిందిగా ప్రముఖ కంపెనీల ప్రతినిధులను లోకేష్ కోరుతున్నారు. పుట్టినరోజు రోజున కూడా లోకేష్ వివిధ కంపెనీల ప్రతినిధులతో భేటీ అవుతూ బిజీ బిజీగా ఉన్నారు.

రాయల్ జర్నలిజం దినపత్రిక ROYAL JOURNALISM

# ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి



మండపేట:భారత స్వాతంత్ర్య సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ద్వారపూడి గ్రామంలో జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల లో నిర్వహించారు. నేతాజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి విద్యార్థులు ఉపాధ్యాయులు నివాళులర్పించారు. అనంతరం సుభాష్ చంద్రబోస్ జీవిత విశేషాలను శక్తి సామర్థ్యాలను త్యాగాలను విద్యార్థులకు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి దేశభక్తి భావంతో ముందుకు సాగాలని తెలిపారు. విద్యారంగంలోనూ ఇతర రంగాలలో కూడా విద్యార్థులు తమదైన ప్రతిభ కనబరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కంకటాల మురళీకృష్ణ, కోటా లక్ష్మణ్ ప్రధానోపాధ్యాయురాలు విజయ జ్యోతి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# జిల్లాస్థాయి వాలీబాల్ విజేతలుగా ద్వారపూడి విద్యార్థులు



మండపేట: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కేంద్రంగా బుధ, గురువారాల్లో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో వాలీబాల్ విజేతలుగా నిలిచి మండపేట మండలం ద్వారపూడి గ్రామానికి చెందిన శ్రీ చేకూరి కాశీ విశ్వనాథరాజు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కీర్తిని జిల్లాకు చాటి చెప్పారు. కోనసీమ క్రీడోత్సవం లో భాగంగా జరిగిన క్రీడా పోటీలలో ద్వారపూడి విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి గురువారం జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి సలీం భాషల చేతుల మీదుగా ట్రోఫీ అందుకున్నారు. ఈ క్రమంలో అధికారులు విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు వైమాని నరేంద్ర, డొప్పా అజయ్, బొమ్మిడి నరేంద్ర ,వైమాని శ్రవణ్ కుమార్, కె. ఆదర్శ కుమార్, రాయుడు చిరంజీవి దేవి ఇస్లాం, ఆర్.చిరంజీవి, బి.అఖిల్ పి.యేసు రాజు లను పాఠశాల ఉపాధ్యాయులు, పలువురు గ్రామ నాయకులు అభినందించారు.

# ఆర్యవైశ్య సంఘం చేయూత



రాజమహేంద్రవరం : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం సహాయ సహకారాలతో విద్యార్థులకు పదవ తరగతి స్టడీ మెటీరియల్ను ఉచితంగా పంపిణీ చేశారు. యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ వారు రూపొందించిన పదవ తరగతికి సంబంధించిన స్టడీ మెటీరియల్ను కదాంబరి సుందరమ్మ జిల్లా పరిషత్ పాఠశాల కడలి నందు ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు. ఎప్పటికప్పుడు పలు రకాల సేవా కార్యక్రమాల్లో



తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు ముందుండే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం తన ఖాతాలో మరొక మైలురాయిని చేరుకుంది. ఈ కార్యక్రమం సంఘ అధ్యక్షుడు కంచర్ల వెంకట్రావు( బాబి) ఆధ్వర్యంలో జరిగింది. ప్రధాన కార్యదర్శి కుసుమంచి పాపారావు, కోశాధికారి కంచర్ల కృష్ణమోహన్ ఇంకా సంఘ సభ్యులు కార్య క్రమాన్ని పూర్తి చేయడంలో తమ వంతు సహకారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు యుటిఎఫ్ అధ్యక్షులు కే రాజబాబు, ఏ ఎస్ ఎస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి బాబు, సీనియర్ కార్యకర్త రాజయ్య, పలువురు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# వి ఎస్ ఆర్ కాలేజీలో జాబ్ మేళా..

అనపర్తి : వి ఎస్ ఆర్. రూరల్ డిగ్రీ కళాశాలలో ఆంధ్ర ప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ ( ఏపీ ఎస్ ఎస్ డి సి ) వారి ఆధ్వర్యంలో గురువారం మినీ జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు 37 మంది అభ్యర్థులు హాజరుకాగా, వారి లో 14 మంది విద్యార్థులు వివిధ కంపెనీల్లో ఎంపిక అయ్యారని వి ఎస్ ఆర్ రూరల్ డిగ్రీ కాలేజ్ చైర్మన్ మల్లిడి శేషవేణి తెలిపారు. ఈ సందర్భంగా మల్లిడి శేషవేణి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కి ఉద్యోగం కలిపించే విధంగా డిగ్రీ మొదటి సంవత్సరం నుండి ప్రత్యేక ప్రణాళిక ధ్వారా విద్యార్థులకు ఉద్యోగనికి కావలిసిన నైపుణ్యని పెంపాదిస్తున్నాము అని తెలిపారు.అకడమిక్ అడ్వైజర్ డాక్టర్ అమ్మి రెడ్డి మల్లిడి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, "మా కళాశాల ప్రధాన లక్ష్యం విద్యార్థులందరికీ పూర్తి స్థాయి ఉద్యోగావకాశాలు కల్పించడమే. కేవలం సాంకేతిక నైపుణ్యాలు నేర్పడం మాత్రమే కాదు, తమ కెరీర్‌ను నిర్మించడానికి అవసరమైన మెరుగైన మార్గదర్శకత్వాన్ని అందించడంలో కూడా మేము నిబద్ధతతో ఉంటాము" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మల్లిడి సతీష్ రెడ్డి , జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సబ్బెళ్ల అచ్చిరెడ్డి, స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కోఆర్డినేటర్లు వినోద్ కుమార్, రఘు వర్మ , మరియు టీ. సుబ్బి రెడ్డి మరియు అధ్యాపకాబృందం



ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

# ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు



మండపేట: దేశం గర్వించదగ్గ నాయకత్వ పటిమ ఉన్న మంత్రి నారా లోకేష్ భావితరాల ప్రధాని కావాలని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పేర్కొన్నారు.యువ నాయకులు మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను మండపేట పట్టణ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. వేగుళ్ళ జోగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ యువనాయకుడు అంటే లోకేష్ లా ఉండాలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నారా లోకేష్ ను లక్ష్యం గా చేసి ఎన్ని ముప్పుతిప్పలు పెట్టారో అందరికి తెలుసునన్నారు. అయినప్పటికీ అన్ని ఆటుపోట్లను తట్టుకుని యువగళం పాదయాత్రతో తన సత్తాని చాటిచెప్పిన వ్యక్తి లోకేష్ అన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతీ ఒక్కరూ నడవాలన్నారు. కోటి సభ్యత్వాలు దాటి అంతర్జాతీయంగా ఎవరు సాధించని రికార్డు సాధించి అందరి చూపు రాష్ట్రం వైపు చూసేలా చేశారంటే అది ఆయనకున్న పటిమకి నిదర్శనం అన్నారు. లోకేష్ భారతదేశానికే బావి ప్రధానిగా రూపుదిద్దుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. లోకేష్ కు సంపూర్ణ ఆయురారోగ్యాలు ఆ భగవంతుడు ప్రసాదించాలని తెలిపారు. కేక్ కట్ చేసి లోకేష్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, వాకచర్ల గుప్తా, రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ గడి సత్యవతి రాంబాబు, రాష్ట్ర ఎస్.సి కార్పొరేషన్ డైరెక్టర్ మందపల్లి చంద్రశేఖర్, ఆయా వార్డు కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# 25,26లలో ఎడ్యుకేషనల్ అవేర్నెస్ ఎక్స్ పో

## చెరుకూరిలో క్రియేటర్స్ ఈవెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ

రాజమహేంద్రవరం :స్థానిక చెరుకూరి గార్డెన్స్ లో ఈనెల 25, 26తేదీల్లో రెండు రోజులపాటు ఎడ్యుకేషనల్ అవేర్నెస్ ఎక్స్ పో నిర్వహిస్తున్నట్లు క్రియేటర్స్ ఈవెంట్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు యు రేణుక, శివకుమార్ చెప్పారు. ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే ఈ ఎక్స్ పో రాత్రి 8గంటలవరకు ఉంటుందన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో గురువారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో రేణుక మాట్లాడుతూ టెన్త్ తర్వాత, ఇంటర్ తర్వాత , డిగ్రీ తర్వాత ఏ కోర్సులు చేయాలి, ఎక్కడ చేయాలి, ఏవి అందుబాటులో ఉన్నాయి, ఏ కోర్సు చేస్తే కెరీర్ బాగుటుంది .. వంటి విషయాలను తెలియజేయడానికి , కెరీర్ గైడెన్స్ జోడించి ఈ ఎక్స్ పో నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఫ్యూచర్ కిడ్స్ స్కూలు ప్రధాన స్పాన్సర్ గా ఉందని, ఎపి స్కూల్స్ అసోసియేషన్ కూడా స్పాన్సర్ చేస్తోందని ఆమె తెలిపారు. పరిసర ప్రాంతాల నుంచి ఎక్కువమని రాజమండ్రి వచ్చి చదవడం వలన ఎడ్యుకేషన్ హబ్ గా ఉందని, అందుకే ఈ ఎక్స్ పో ఏర్పాటుచేస్తున్నామని రేణుక తెలిపారు. సేవా దృక్పథం తోనే ఇది ఏర్పాటుచేస్తున్నామన్నారు. కెరీర్ గైడెన్స్ కి సంబంధించి సైకాలజిస్టులు కూడా తగు సూచనలు ఇస్తారని ఆమె తెలిపారు. అన్ని స్కూల్స్, కళాశాలలు, యూనివర్సిటీలు, కోచింగ్ సెంటర్లు కూడా ఇందులో పాల్గొంటాయని ఆమె వివరించారు. విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా హాజరవ్వడం వలన విద్యారంగంలో అన్ని విషయాలు తెలుసుకుని ఆ దిశగా అడుగులు వేయడానికి వీలుగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. శివకుమార్ మాట్లాడుతూగతంలో ఫుడ్ ఎక్స్ పో, ఫర్నిచర్ ఎక్స్ పో వంటివి నిర్వహించామని, హైదరాబాద్ లో భారీ ఎత్తున నిర్వహిస్తున్న ఎక్స్ పో చూసాక రాజమండ్రిలో కూడా నిర్వహించాలని సంకల్పించా మని చెప్పారు. 25వ తేదీ ఉదయం 10గంటలకు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎపి దగ్గుబాటి పురందేశ్వరి, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తదితరులను ఆహ్వానించామని తెలిపారు. విశ్రాంత ఐపీఎస్ అధికారి జెడి లక్ష్మీ నారాయణ, మోటివేటర్ షఫీ, ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డా కర్రి రామారెడ్డి నన్నయ విసి , ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్, డీఈవో, స్కూల్స్ అసోసియేషన్స్ ప్రతినిధులు హాజరై ప్రసంగాలు చేస్తారని ఆయన వివరించారు. ఈ



దేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా కోర్సులు ఎలా చేయవచ్చు వంటి అన్ని విషయాలపై ఈ ఎక్స్ పోలో అవగాహన కల్పించనున్నట్లు శివకుమార్ చెప్పారు. ఫ్యూచర్ కిడ్స్ దీప్తి మాట్లాడుతూ ఇన్నోవేటివ్ గా ఈ ఎక్స్ పో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొనాలని కోరారు. స్పోర్ట్స్, వంటివి కూడా నిర్వహించి విజేతలకు బహుమతులు ఇస్తామని తెలిపారు.

# నమ్మకంతో రండి - ఉద్యోగంతో వెళ్ళండి

- యువతకు అమరావతి -భవానీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మంచి అవకాశం
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపు
- నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం ప్రారంభం

రాజమహేంద్రవరం : రాజమండ్రి ,పరిసర ప్రాంతాల యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు తమవంతు కృషి చేస్తున్నామని దీనిలో భాగంగా యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తున్నామని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యా ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజును పురస్కరించుకుని అమరావతి -భవానీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం ప్రియాంక గార్డెన్స్‌లో జరిగిన సమావేశంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల ముందు తమ యువనేత నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, తమ భవానీ చారిటబుల్ ట్రస్టు ద్వారా తమవంతుగా స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 100 రోజుల శిక్షణ కార్యక్రమానికి ఒక్కొక్కరికి రూ.20 వేలు ఖర్చవుతుందని భవానీ చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ.15 వేలు తాము చెల్లిస్తున్నామని, ఆసక్తి కలిగిన యువత రూ.5 వేలు చెల్లిస్తే సరిపోతుందని చెప్పారు.మూడు నెలలకు ఒకసారి శిక్షణ కార్యక్రమం ఉంటుందని నిరుద్యోగ యువత నమ్మకంతో పాల్గొని, ఉద్యోగం పొందే



విధంగా శిక్షణ పొందవచ్చని అన్నారు. ఈ శిక్షణ మొత్తాన్ని ఉచితంగానే అందించేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు, పెట్టుబడులు వచ్చేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, భవిష్యత్తులో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. తమ యువ నాయకుడు నారా లోకేష్ ను స్ఫూర్తిగా తీసుకుని యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ మాట్లాడుతూ తమ పార్టీ యువ నాయకుడు నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా యువ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇచ్చేందుకు తీసుకున్న నిర్ణయం మంచి ఆలోచనని కొనియాడారు. రాష్ట్రాభివృద్ధి కోసం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ అధినాయకత్వం అడుగులు వేస్తోందన్నారు. దానిలో భాగంగానే దావోస్‌లో జరుగుతున్న సమావేశాలకు హాజరై పారిశ్రామిక వేత్తలను కలిసి మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానం పలుకుతున్నారన్నారు. అలాగే రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యర్రా వేణు గోపాల రాయుడు, ఏపీ శెట్టిబలిజ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, టిఎన్టియూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రే శ్రీనివాసరావు, తాడేపల్లిగూడెం పరిశీలకులు నక్కా చిట్టిబాబు, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, కార్యనిర్వాహక కార్యదర్శి కొయ్యల రమణ, ఛాంబర్ అధ్యక్షులు తవ్వా రాజా, అమరావతి సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ అధినేత అనిల్ కుమార్ గుప్తా తదితరులు మాట్లాడారు. అనంతరం శిక్షణ శిక్షణకు ఎంపికైన అభ్యర్థులకు సంబంధిత ధృవీకరణ పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

రాయల్ జర్నలిజం
దినపత్రిక
ROYAL JOURNALISM

# వైద్యుల నియామక పోస్టులు భారీగా పెంపు.. మొత్తం ఎన్ని పోస్టులున్నాయంటే?



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ వైద్యుల నియామకం కోసం గత ఏడాది డిసెంబరు 2న నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నోటిఫికేషన్‌లో పేర్కొన్న ఉద్యోగాలకు అదనంగా మరో 200 పోస్టులను జతచేస్తూ వైద్య ఆరోగ్యశాఖ తాజాగా ప్రకటన జారీ చేసింది. తొలుత ఇచ్చిన నోటిఫికేషన్‌లో మొత్తం 97 పోస్టులు భర్తీ చేయనున్నట్లు పేర్కొంది. అయితే తాజాగా 200 పోస్టులు కలపడంతో మొత్తం పోస్టుల సంఖ్య 297కు పెరిగింది.తాజాగా జారీచేసిన ప్రకట నలో డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ (డీహెచ్‌ఎస్)కు చెందిన సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ జనరల్ వైద్యుల పోస్టులు 200 కలిపినట్లు మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు తెలిపింది. ఈ పోస్టులన్నింటినీ రెగ్యులర్ విధానంలో భర్తీ చేయనున్నట్లు తన ప్రకటనలో తెలిపింది. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు జనవరి 23 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. జనవరి 31, 2025వ తేదీలోగా ఆన్‌లైన్ దరఖాస్తులు పంపాలని వైద్య ఆరో గ్య శాఖ తన ప్రకటనలో సూచించింది. ఇందుకు సంబం ధిం చిన పూర్తి వివరాలు సీఎఫ్‌డబ్ల్యూ వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు.

**సీఎంఏలో బీసీ గురుకుల విద్యార్థుల సత్తా.. 104 మందికి గాను 97 మంది ఉత్తీర్ణత!**

ఇటీవల సర్టిఫైడ్ మేనేజ్‌మెంట్ ఎకౌంటెన్సీ(సీఎంఏ) ఫౌండేషన్ పరీక్షల్లో ఆంధ్రప్రదేశ్‌లోని బీసీ గురుకుల కళాశాలల విద్యార్థులు సత్తా చాటారు. రాష్ట్రంలోని మొత్తం 18 బీసీ గురుకుల విద్యాలయాల నుంచి 104 మంది విద్యార్థులు ఈ పరీక్ష రాయగా.. వారిలో ఏకంగా 97 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరికి నెల్లూరుకు చెందిన రావూస్ విద్యాసంస్థలో ఉచితంగా ఆన్‌లైన్ ద్వారా శిక్షణ అందించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అభినందించారు.

# జగన్‌కు కూటమి సర్కార్ బిగ్ షాక్-నెగ్గిన పవన్ పంతం..!

అమరావతి :ఏపీలో మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు కూటమి సర్కార్ బిగ్ షాక్ ఇచ్చింది. గతంలో ఓ కీలక పరిశ్రమ కోసం ఆయన ఆధ్వర్యంలోని ఓ సంస్థ కొనుగోలు చేసిన భూముల రెజిస్ట్రేషన్లను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది.ఈ పరిశ్రమ భూముల కొనుగోళ్లలో అక్రమాలు జరిగాయని రైతులు ఎప్పటి నుంచో ఆందోళనలు చేస్తున్నారు. దీంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా వెళ్లి వాటిని పరిశీలించారు. తాజాగా ప్రభుత్వం వీటి రిజిస్ట్రేషన్లు రద్దు చేసింది.ప్రస్తుతం పల్నాడు జిల్లా, అప్పటి ఉమ్మడి గుంటూరు జిల్లాలోని సరస్వతీ పవర్ ఇండస్ట్రీస్ పరిశ్రమ ఏర్పాటు కోసం వైఎస్ కుటుంబం భూముల్ని కొనుగోలు చేసింది. వీటిలో పలు ప్రభుత్వ, అసైన్డ్ భూములు ఉన్నాయనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో తాము అధికారంలోకి వస్తే సరస్వతీ పవర్ ఇండస్ట్రీస్ కు ఇచ్చిన భూములు స్వాధీనం చేసుకుంటామని అప్పట్లో కూటమి పార్టీలు హామీ ఇచ్చాయి. అధికారంలోకి వచ్చాక డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేరుగా సరస్వతీ పవర్ పరిశ్రమ వద్దకు వెళ్లి ఆ భూములపై విచారణ జరపాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.దీంతో రంగంలోకి దిగిన అధికారులు సరస్వతీ పవర్ భూములపై విచారణ జరిపారు. ఇందులో పల్నాడు జిల్లా మాచవరం మండలంలో 20 ఎకరాలు, పిన్నెల్లి మండలంలో మరో 4.84 ఎకరాలు అసైన్డ్ భూములు ఈ పరిశ్రమ కోసం కొన్నారని నిర్ధారించారు. అలాగే ప్రభుత్వ భూముల్ని తప్పుగా రిజిస్ట్రేషన్లు చేశారని స్థానిక ఎమ్మార్వో ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ జరిగింది. దీంతో ప్రభుత్వం ఇప్పుడు మొత్తం 24.84 ఎకరాల భూముల రిజిస్ట్రేషన్లను రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది.ఈ మేరకు స్థానిక తహసీల్దార్ పిడుగురాళ్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి లాంఛనాలు పూర్తి చేశారు. దీంతో గతంలో సరస్వతీ పవర్ కోసం వైఎస్ కుటుంబం సేకరించిన భూముల్లో 24.84 ఎకరాలు తిరిగి ప్రభుత్వ పరం కాబోతోంది. అలాగే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంతం కూడా నెరవేరినట్లయింది.

# భారత రాజ్యాంగానికి 76 వసంతాలు.. రూపకల్పన చరిత్ర ఇదే..

న్యూఢిల్లీ : 27 అక్టోబర్ 1947న, 299 మంది సభ్యుల రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని రూపొందించడం ప్రారంభించింది, చివరికి 26 నవంబర్ 1949న ఆమోదించబ డింది. భారత రాజ్యాంగాన్ని ఖరారు చేయడానికి రాజ్యాంగ సభకు మూడు సంవత్సరాలు పట్టింది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ముసాయిదా కమిటీకి చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ, ముసాయిదా మరియు ఖరారు చేయడం విషయంలో గందరగోళం చెందకండి. ఎందుకంటే ఇది అధికారికంగా 26 జనవరి 1950 నుండి అమలులోకి వచ్చింది. భారతదేశం సార్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా ప్రారంభమైంది.చాలా మంది 1949 నుండి లెక్కించ కుండా రాజ్యాంగం ఎప్పుడు ఆమోదించబడింది అని అనుకుంటారు. కానీ నిజమైన ప్రాముఖ్యత అది అమలులోకి వచ్చిన రోజున ఉంది. ఇది 1950లో అమల్లోకి వచ్చింది. జనవరి 26, 1950ని భారతదేశ గణతంత్ర దినోత్సవ వేడుకల అధికారిక తేదీగా మార్చింది. ఇది జాతీయ గర్వించదగిన రోజు, దేశవ్యా ప్తంగా పౌరులు దేశభక్తి ఉత్సాహంతో జరుపుకు ంటారు. 1950లో భారత రాజ్యాంగాన్ని ఆమోదించినందుకు గౌరవసూచకంగా భారతదేశంలో ప్రతి సంవత్సరం జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుం టారు.ఈ రోజు భారతదేశం బ్రిటిష్ ఆధిపత్యం నుండి సార్వభౌమ, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా మారడాన్ని సూచిస్తుంది. ఇది దేశం యొక్క మార్గదర్శక సూత్రాలుగా న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వం యొక్క స్థాపనను సూచిస్తుంది.1930లో పూర్ణ స్వరాజ్ (సంపూర్ణ స్వాతంత్ర్యం) ప్రకటన జ్ఞాపకార్థం జనవరి 26ని ఎంచుకున్నారు. రిపబ్లిక్ డే అనేది భారతదేశం యొక్క ఐక్యత మరియు ప్రజాస్వామ్య విలువలకు ప్రతీకగా నిలిచే జాతీయ గర్వకారణ ఘట్టం.

# ఈ సారి భారతరత్న దక్కేది ఎవరికి? రేసులో ముందున్న ఆ ఇద్దరు..!



అమరావతి : ఈసారి దేశ అత్యున్నత పౌరపురస్కారం భారతరత్నను ఎవరికి ప్రకటిస్తారన్న అంశంపై ఆసక్తికర చర్చ మొదలయ్యింది. ఎప్పటిలానే పలువురు రాజకీయ ప్రముఖులకు భారత రత్న ఇవ్వాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది. మరికొందరు ప్రముఖుల పేర్లు కూడా భారత రత్న రేసులో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. రిపబ్లిక్ డే వేళ త్వరలోనే భారత రత్న పురస్కారాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించే అవకాశముంది. మరి భారతరత్న పురస్కారం రేసులో ఉన్న ప్రముఖులను పరిశీలిస్తే..భారత రత్న పురస్కార రేసులో ధివంగత పారిశ్రామికవేత్త రతన్ టాటా, ధివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ముందున్నట్లు ఢిల్లీ వర్గాల సమాచారం. గత ఏడాది అక్టోబర్ మాసంలో రతన్ టాటా కన్నుమూశారు. ముందు నుంచే ఆయనకు భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్ ఉంది. మరణానంతరం ఈ డిమాండ్ మరింత బలపడింది. రతన్ టాటాకు భారత రత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ మహారాష్ట్ర కేబినెట్ తీర్మానం కూడా చేసింది.మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గత ఏడాది డిసెంబరు 26న కన్నుమూశారు. ఆయనకు భారత రత్న ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీతో పాటు కొందరు ఎన్డీయే భాగస్వామ్య పార్టీలు కూడా కోరుతున్నాయి. మన్మోహన్ సింగ్‌కు ఢిల్లీలో స్మృతి స్థల్ నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. దీనితో పాటు మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇస్తే ఆశ్చర్యపోనక్కర్లేదని ఢిల్లీ వర్గాల సమాచారం. కాంగ్రెస్‌తో సుదీర్ఘ అనుబంధం కలిగిన మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి 2019లో భారత రత్న ఇచ్చిన మోదీ సర్కారు.. 2024లో మాజీ ప్రధాని పీవీ నరసింహరావుకు ఈ అత్యున్నత పురస్కారాన్ని ప్రకటించడం విశేషం.

**భారతరత్న రేసులో ఎన్టీఆర్ కూడా..**

కాగా టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావుకు భారతరత్న ఇవ్వాలని టీడీపీ బలంగా కోరుతోంది. ఎన్టీఆర్‌కు భారతరత్న వస్తుందని ఇటీవల ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వంలో టీడీపీ కీలకంగా ఉంది. ఎన్టీఆర్‌కు భారతరత్న సాధించేందుకు టీడీపీ నేతలు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.అలాగే దళిత్ ఐకన్, బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీ రామ్‌కు భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్ కూడా ఎప్పటి నుంచో ఉంది. గతంలో చాలాసార్లు బీఎస్పీ అధినేత్రి, యూపీ మాజీ సీఎం మాయావతి ఈ డిమాండ్‌ను కేంద్రం ముందుంచారు. అలాగే సమాజ్‌వాది పార్టీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్ యాదవ్, వీర్ సావర్కర్, జ్యోతిరావ్ పూలే, సావిత్రిబాయ్ పూలె, బీహార్ తొలి సీఎం శ్రీకృష్ణ సింగ్, బీపీ మండల్, ఒడిశా మాజీ సీఎం బీజూ పట్నాయక్ తదితరులు కూడా భారతరత్న రేసులో ఉన్నారు.ఈ సారి మూడు లేదా నాలుగురికి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. రిపబ్లిక్ డేకి ముందు లేదా ఆ తర్వాత దీనికి సంబంధించి ప్రకటన వచ్చే అవకాశమున్నట్లు సమాచారం. ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న ఎన్నికల ఉండటంతో.. ఆ తర్వాత భారతరత్న పురస్కారాలను ప్రకటించే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

**2024లో అత్యధికంగా ఐదుగురికి..**

కాగా గత ఏడాది (2024) ఐదుగురు ప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించింది. బీహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకుర్, బీజేపీ అగ్రనేత ఎల్కే అద్వానీ, మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చౌదరీ చరణ్ సింగ్ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌లకు భారత రత్న ప్రకటించారు. తొలిసారిగా ఒక సంవత్సరంలో ఎక్కువ మందికి భారతరత్న ప్రకటించడం విశేషం. గతంలో 1999లో నలుగురికి భారత రత్న ప్రదానం చేయడమే ఇప్పటి వరకు గరిష్ఠంగా ఉంది. 1954 నుంచి ఇప్పటి వరకు భారత రత్న పురస్కారం జాబితాలో చోటు దక్కించుకున్న వారి సంఖ్య 53కు చేరింది.

# కొద్దిరోజులు వేచి చూద్దాం- తేల్చేసిన మంత్రి నారా లోకేష్



అమరావతి :నేడు- తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ ఐటీ- మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు. తన 42వ జన్మదిన వేడుకలను జరుపుకొంటోన్నారాయన. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో కలిసి దావోస్ పర్యటనలో ఉన్నారు. అక్కడ ఏర్పాటైన ప్రపంచ ఆర్థిక సదస్సు 2025లో పాల్గొంటోన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే క్రమంలో వివిధ మల్టీ నేషనల్ కంపెనీల ఛైర్మన్లు, సీఈఓలతో వరుస భేటీలను నిర్వహిస్తోన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, గ్రీన్ ఎనర్జీ, ఇన్‌ఫ్రా.. వంటి రంగాల్లో భారీ ఎత్తున పెట్టుబడులను సాధించడానికి కృషి చేస్తోన్నారు. నెక్ట్స్‌జెన్, డాటా ఫ్యాక్టరీ, ఏఐ యూనివర్శిటీ ఏర్పాటు వంటి అంశాలపై ఎన్‌విడియా, గూగుల్ వంటి సంస్థల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశాలకు హాజరవుతున్నారు.ఈ సందర్భంగా దావోస్‌లో ఏఎన్ఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడారు. ప్రత్యేకించి- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమలు చేయదలిచిన విధానాల గురించి ప్రస్తావించారు. నాన్ అమెరికన్లకు జన్మించే పిల్లలకు ఆటోమేటిక్‌గా వర్తించే పౌరసత్వాన్ని రద్దు చేసిన నేపథ్యంలో హెచ్1బీ వీసాలపై డొనాల్డ్ ట్రంప్ ఎలాంటి నిర్ణయాలను తీసుకోవచ్చనే విషయంపై తన అభిప్రాయాలను పంచుకున్నారు.డొనాల్డ్ ట్రంప్ పాలనలోనూ ప్రస్తుతం అమెరికా అనుసరిస్తోన్న ఇమిగ్రేషన్ విధానాలు, హెచ్1బీ వీసాల పాలసీల్లో పెద్దగా మార్పులు ఉండకపోవచ్చని నారా లోకేష్ అంచనా వేశారు. దీని గురించి పెద్దగా ఆందోళన చెందనక్కర్లేదని వ్యాఖ్యానించారు. ఎన్నిక లకు ముందు దీని ప్రభావం కొంత ఉండేదని, ఆ తరువాత పరిస్థితుల్లో మార్పు వచ్చిందని భావిస్తున్నట్లు చెప్పారు.ఈ విషయంలో వేచి చూడాల్సిన అవసరం ఉందని నారా లోకేష్ వ్యాఖ్యానించారు. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితులు కొనసాగుతున్నప్పటికీ- తమ రాష్ట్రంలో మాత్రం ఐటీ రంగం స్థిరంగా పురోగమిస్తోందని నారా లోకేష్ చెప్పారు. ఐటీ సహా అన్ని రంగాల్లోనూ రాష్ట్రాభి వృద్ధికి కట్టుబడి ఉన్నామని, ఈ క్రమంలో పెట్టుబడిదారులకు అద్భుతమైన అవకాశాలను అందిస్తోన్నామని తెలిపారు.ఐటీ రాజధాని విశాఖపట్నంలో పెట్టుబడులను పెట్టడానికి పలు గ్లోబల్ కేబిలిటీ సెంటర్లు ముందుకొస్తోన్నాయని నారా లోకేష్ పేర్కొన్నారు. వచ్చే రెండు సంవత్సరాల కాలంలో ఏపీని ఐటీ డెస్టినేషన్‌గా మార్చాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు వివరిం చారు. అన్ని రాష్ట్రాలు పురోగమించగలిగితే భారత్ రెండంకెల వృద్ధిని సాధించగలదనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. 2047 నాటికి వికసిత భారత్ సాధించగలుగుతామని పేర్కొన్నారు.

# దావోస్ పోటీలో ఏపీ, తెలంగాణ ఎవరు ముందున్నారు?



అమరావతి : దావోస్ లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు తెలుగు రాష్ట్రాల సీఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు వెళ్లారు. వీరితో పాటు మంత్రుల్ని కూడా తీసుకెళ్లారు. రెండు రోజులుగా దావోస్ లో పలువురు పారిశ్రామిక దిగ్గజాలు, పెట్టుబడిదారులతో వీరు సమావేశాలు అవుతున్నారు. తమ రాష్ట్రాల్లో ఉన్న అనుకూలతలు వివరిస్తూ రాష్ట్రానికి రావాలని కోరుతున్నారు. అయితే వీరిలో ఎవరు ముందున్నారు ? ఏ రాష్ట్రానికి వచ్చేందుకు, పెట్టుబడులు పెట్టేందుకు పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతున్నారో ఓసారి చూద్దాం.దావోస్ లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రతినిధులుగా వెళ్లిన ముఖ్యమంత్రులు, మంత్రులు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో, పెట్టుబడిదారులతో జరుపుతున్న చర్చల్లో క్రమంగా పురోగతి కనిపిస్తోంది. అయితే ఏపీతో పోలిస్తే తెలంగాణ కు పెట్టుబడుల ప్రవాహం కనిపిస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం దావోస్ లో భారీ పెట్టుబడి ఒప్పందం చేసుకుంది. ప్రఖ్యాత కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ లిమిటెడ్ సంస్థ రూ.10వేల కోట్ల పెట్టుబడితో తెలంగాణలో అత్యాధునిక ఏఐ డేటాసెంటర్ క్లస్టర్‌ను నెలకొల్పేందుకు ముందుకొచ్చింది. కంట్రోల్‌ఎస్ తలపెట్టిన అర్టిఫిషియల్ డేటా సెంటర్ క్లస్టర్ సామర్థ్యం 400 మెగా వాట్లు కాగా, ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 3,600 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయి.అలాగే ప్రముఖ గ్లోబల్ టెక్నాలజీ కంపెనీ హెచ్‌సీఎల్ టెక్ హైదరాబాద్‌లో కొత్త టెక్ సెంటర్‌ను ప్రారంభించేందుకు అంగీకరించింది. ఈ మేరకు దావోస్ సదస్సులో తెలంగాణ పెవిలియన్‌లో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, హెచ్‌సీఎల్ టెక్ గ్లోబల్ సీఈవో, ఎండీ సి.విజయకుమార్‌తో జరిపిన చర్చలు సక్సెస్ అయ్యాయి. హెచ్‌సీఎల్ కొత్త సెంటర్లో లైఫ్ సైన్సెస్, ఫైనాన్షియల్ సర్వీసెస్ సేవలకు ప్రాధాన్యమిస్తారు. ఆధునిక క్లౌడ్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సొల్యూషన్‌లు లబిస్తాయి. హైటెక్ సిటీలో 3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హెచ్సీఎల్ సిటీ కొత్త క్యాంపస్ ఏర్పాటు చేస్తారు. ఈ క్యాంపస్ ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుంచి గోల్డ్ సర్టిఫికేషన్ కూడా అందుకుంది. ఈ కొత్త సెంటర్ ఏర్పాటుతో దాదాపు 5 వేల మంది ఐటీ నిపుణులకు ఉద్యోగాలు లభిస్తాయి. మరోవైపు ఏపీ తరపున దావోస్ వెళ్లిన సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ టీమ్ ఉమ్మడిగానూ, వేర్వేరుగానూ పలువురు పెట్టుబడి దారులతో భేటీ అవుతోంది. ఏపీలో ఉన్న అవకాశాలను వారికి వివరిస్తోంది. ముఖ్యంగా ఐటీ, ఏఐ, డేటా రంగాల్లో సంస్థలు పెట్టేందుకు రాష్ట్రానికి రావాలని కోరుతోంది. ఏపీలో స్మార్ట్ కంటైనర్ టెర్మినల్ కోసం డీపీ వరల్డ్ ను పెట్టుబడులు పెట్టాలని చంద్రబాబు కోరారు. అలాగే గూగుల్, పెట్రోనాస్, పెప్సికో సంస్థల అధినేతలతోనూ భేటీ అయ్యారు. అలాగే బిల్ గేట్స్ తోనూ భేటీ అయ్యారు. అయితే ఇందులో ఎక్కడా పెట్టుబడులు పెడతామన్న హామీ మాత్రం వచ్చినట్లు కనిపించలేదు. అటు మంత్రి లోకేష్ కూడా పలు రౌండ్ టేబుల్ భేటీల్లో, వన్ టూ వన్ మీటింగ్స్ లోనూ పాల్గొంటున్నా పెట్టుబడుల ప్రకటనలు రాలేదు.

# A Boost for Indian Professionals

H-1B visa reforms by Trump will go a long way in addressing the anomalies in the visa system and help Indian professionals The H-1B visa has long been a critical pathway for skilled foreign workers, particularly Indians, to contribute to the US economy. With Indians accounting for over 72 per cent of H-1B visa recipients in 2023, any reform in this programme significantly impacts the Indian professional community. In his second term, President Donald Trump introduced groundbreaking reforms to the H-1B visa programme, shifting the selection process from a lottery-based system to a salary-based model. These changes, effective from January 17, 2025, aim to prioritise highly skilled professionals and streamline the visa process. The H-1B visa programme was established in 1990 to allow US companies to hire foreign workers with specialised skills. It has been a cornerstone of the tech and engineering sectors, enabling companies to bridge skill gaps. In 2023 alone, 386,000 H-1B visas were issued, with nearly three-quarters going to Indian nationals. This programme not only benefits the US economy by addressing skill shortages but also strengthens India-US ties through the exchange of talent and innovation. The most notable change is the replacement of the lottery system with a salary-based selection process. This reform ensures that highly skilled professionals with competitive salaries are prioritised, making the programme more meritocratic. Besides, now the Indian professionals living in the US will be able to renew their H-1B visas domestically, eliminating the need for costly and time-consuming international travel. Another good news for the Students studying in the US on F-1 visas can now transition to H-1B visas more efficiently, fostering smoother career progression. Now on, research-oriented institutions are exempt from the annual visa cap, encouraging academic and scientific innovation. These reforms are poised to significantly benefit Indian professionals and students. With salary as the primary criterion, skilled Indian workers in high-demand sectors like technology, engineering and healthcare are likely to secure visas more easily. The streamlined process and in-country renewals will reduce uncertainties for professionals and their families. By retaining top talent, these changes will further strengthen the economic and technological collaboration between the US and India. President



Trump's reforms reflect a strategic approach to talent acquisition and economic growth. By aligning visa policies with the needs of US businesses and rewarding merit, these changes demonstrate a commitment to fostering innovation and efficiency. While these reforms are a step in the right direction, they would require stricter scrutiny of visa holders and employers. This measure ensures transparency but might pose challenges for smaller companies offering competitive but lower salaries. Moreover, the shift in focus could pressure Indian professionals to align their career trajectories with higher-paying roles, potentially impacting sectors like academia and non-profits.

# Renuka Ji Dam: Addressing Delhi's water woes

Conceived over half a century ago on Giri River in Himachal Pradesh, the Renuka Ji Dam is finally set to redefine water and energy security across six Indian statesThe visionary Renuka Ji Dam project, conceived 58 years ago on Himachal Pradesh's serene Giri River, is finally transcending decades of delays to emerge as a game-changer. This landmark initiative promises to alleviate Delhi's chronic water scarcity while energising Haryana, Rajasthan, Uttarakhand, Uttar Pradesh and Himachal Pradesh with sustainable power generation. Beyond its functional benefits, the dam exemplifies federal cooperation and political resolve.Prime Minister Narendra Modi virtually laid the foundation stone of this Rs 6,946-crore project on December 27, 2021. Now, with 95 per cent of procedural hurdles cleared, global tenders will soon be floated, paving the way for construction. Cost estimates have surged to Rs 8,262 crore, factoring a 5 per cent annual escalation. Targeted for completion by 2030, with operations commencing in 2032, this project's progress is critical for Delhi and beyond.For Delhiites, the dam symbolises the realisation of a 58-year-old aspiration. The stored water will be routed to Delhi-NCR, Uttar Pradesh and Haryana through the Hathnikund Barrage, further reaching the Wazirabad and Okhla Barrages. Delhi's water demand exceeds 1,200 million gallons daily (MGD), with severe shortages during summer. The Renuka Ji Dam, promising 275 MGD, will bridge this deficit, bolstering domestic supply, industrial growth, and infrastructure development.Haryana leads with a 5.73 BCM share (47.82 per cent), contributing Rs 555.95 crore. Uttar Pradesh's 3.721 BCM (31.05 per cent) follows with Rs 361.04 crore. Rajasthan holds 1.119 BCM (9.34 per cent), contributing Rs108.58 crore. Himachal, Uttarakhand, and Delhi contribute Rs 36.67 crore, Rs 30.17 crore, and Rs 70.25 crore, respectively. Uttarakhand's share of water in the upper Yamuna basin is 0.311 BCM, which constitutes 2.60Rs30.17 crore of the total share. Together, the states allocate Rs 1,162.66



crore for this critical project.Originally slated to showcase progress before Delhi's 2025 Assembly elections, the dam faced delays, pushing construction timelines by 5-6 months. Intervention by the Prime Minister's Office (PMO) could expedite design approvals and tendering. Local tensions remain high. The Jan Sangharsh Samiti criticised project authorities for inadequate rehabilitation efforts, including compensation gaps for displaced families. Activists demand higher pay-outs aligned with Public Works Department estimates, claiming the current compensation is insufficient. Harikesh Meena, Managing Director of HP Power Corporation, refutes these allegations, stating Rs 1,573 crore has been disbursed, with 90 houseless families offered relocation options.Himachal Pradesh is set to gain 200 million units of electricity annually, worth Rs 66 crore. Delhi has already transferred Rs 270 crore, funding 90 per cent of the Rs 300-crore power machinery cost, underscoring the project's importance.Renuka ji, nestled in Himachal's Sirmaur district, is ideal for the dam due to its geographical and hydrological advantages. The Giri River, a Yamuna tributary, ensures a steady water flow.The site also holds immense cultural significance. Named after Goddess Renuka, the mother of Parashurama (an avatar of Lord Vishnu), the area is steeped in mythology. Renuka Lake, India's largest natural lake, draws pilgrims year-round. Ancient temples dedicated to Goddess Renuka and Lord Parashurama further enhance its spiritual and historical value. The project blends technological ambition with religious reverence, ready to address Delhi's water woes and power needs for generations.The Rs 8,262.28-crore Renuka Ji Dam project, a 148-meter-high rock-filled structure, will transform water and power availability across six states. Submerging 1,508 hectares and displacing 7,000 residents, including 346 houseless families, the project spans 41 villages across 25 panchayats.Proposed in 1976, the dam faced decades of procedural hurdles. Initially estimated at Rs 4,596 crore in 2015, costs have ballooned. A significant milestone was achieved in January 2019, when a MoU among the six beneficiary states, brokered by then Union Minister Nitin Gadkari, resolved water-sharing disputes. In 2022, the Cabinet Committee on Economic Affairs, chaired by PM Modi, approved financial support, pushing the project into execution mode.Located near Dadahu village, the dam will store 498 million cubic meters of water, routed to Delhi-NCR, Uttar Pradesh, Haryana, and Rajasthan via key barrages. As part of the PM Krishi Sinchayee Yojana, it will deliver 23,000 litres per second to Delhi. Additionally, incidental hydroelectric power generation (40 MW) will earn Himachal Rs120 crore annually.Technical Experts predict a 110 per cent increase in the Giri River's flow, ensuring reliable water supplies during lean periods. Despite challenges faced by displaced communities, the Renuka Ji Dam promises long-term benefits: improved water security for Delhi, agricultural irrigation, and energy generation marking it a milestone in cooperative federalism and infrastructure development.Despite its potential, the project's journey was fraught with challenges. Environmental concerns, inter-state disputes, land acquisition hurdles, and funding delays plagued progress. Securing environmental clearances was a monumental task. Forested landscapes raised alarms over wildlife displacement and green cover submergence. Years of negotiations and compensatory afforestation plans eventually paved the way.Inter-state discord over water-sharing ratios and financial contributions delayed progress. Himachal Pradesh had to acquire 1,477 hectares of land, including 909 hectares of forest. Protests and legal battles over compensation and rehabilitation compounded delays until enhanced packages and livelihood restoration initiatives placated affected communities. The project's escalating cost was another sticking point. Initially pegged at Rs 3,600 crore, delays ballooned the budget to Rs 6,946 crore by 2021.Financial deadlock broke when the central government agreed to fund 90 per cent of the cost under the Pradhan Mantri Krishi Sinchayee Yojana (PMKSY). This eased the financial burden on states, with Delhi swiftly sanctioning Rs 1,066 crore as its share.The central government played a crucial role in reviving the project. Integrating it into initiatives like the Jal Shakti Abhiyan and National Action Plan on Climate Change (NAPCC), underscored the dam's importance. Accelerated clearances, robust mediation, and funding commitments demonstrated political resolve. With construction set to commence by mid-2025 and completion targeted for 2032, strict oversight will ensure timely execution.The Renuka Ji Dam epitomises cooperative federalism at its finest-where the centre and states unite to tackle shared challenges. For Himachal Pradesh, it heralds economic growth, energy self-sufficiency, and enhanced infrastructure. For Delhi, it is a lifeline, promising a reliable solution to its chronic water crisis. Beyond immediate benefits, the dam's capacity to regulate river flow and mitigate downstream flooding enhances its value as a climate-resilient infrastructure.As a testament to sustainable development, the Renuka Ji Dam underscores the synergy of political will, inter-state collaboration, and community engagement in overcoming complex challenges. By transforming Himachal Pradesh into a green energy hub and securing Delhi's water needs, the project exemplifies inclusive growth and environmental stewardship.


# Shun the Violence, embrace peace

True transformation lies not in vengeance but in reconnecting with the divine qualities of love and peaceToday we are living in a world where violence has become our culture. It may be seen in the hundreds of wars going on in different parts of the world or it may be seen through innumerable violent incidents that occur every day in cities and homes across the universe. So, what exactly has led to the spread of violence so much even though people strongly denounce it? We all know that the history of human civilisation is an epic saga of violence punctuated by episodes of relative calm. Violence, subtle and gross, manifest and incognito, has been the defining force of humanity's quest for power in the last two millennia. The rise and fall of empires, the religious crusades and socio-political uprisings down the ages were impelled by violence on a massive scale.One of the major reasons why violence has become so deeply embedded in the human psyche is that on the one hand, we denounce it but on the other hand we condone or even justify it. In the 21st century, which we all boast of living in, violence has been glorified in ingenious ways by the media, especially television, the internet and films. A world that has been fed so much on violence is no wonder becoming increasingly dangerous to live in for its occupants. It's a known fact that today violence has become the means to seek political and social justice. Men kill men in the name of the almighty and later on, these killings are then justified as dharma by the custodians of religion when it is used for a righteous purpose. Amidst all these, a question that comes up is, Can one justify so much Violence? Or, can violence ever root out adharma (unrighteousness)?Well!!!! To conquer dharma we need to first understand the true dharma of the self. We all must realise that good or evil are the traits of the human soul and even after death these traits or sanskar are carried on to the next birth. This sanskar may change or become stronger as per the person's karma in the next life. Hence, it follows that one may kill an evil person but one cannot destroy the evil in that person. It would instead increase due to feelings of hatred and revenge. Remem ber!! An evil act is bound to be punished as per the Law of Karma in the present or the next birth because there is a natural justice system that works infallibly and eternally. Hence, one must never think that if someone avenges a wrong by doing wrong in turn, he/she will not suffer. No!!The truth is that in this case, both persons will have to pay for their respective wrong actions by undergoing some suffering because any act done with ill will towards others is violence and it is bound to bring sorrow for the doer. Hence, a person may escape the laws of the land but his karma will catch up with him sooner or later for sure. We all need to understand the philosophy behind the word religion or dharma. Dharma in the true sense simply means living by eternal spiritual values such as peace and love. When we share love and goodwill with others it is bound to stir up similar feelings in that person. On the contrary, when we hate and harm others it is bound to spark ill will in them. The world that God created for us was a completely non-violent and harmonious world where no evil existed. Goodness exists eternally; it is when we begin to lose touch with our real values that we are enslaved by negative tendencies. We are all children of "Almighty" who is the ocean of love, peace and joy, so his qualities are our qualities too eternally, aren't they? That is why all humans resist hatred. They never resist love or joy. He is always merciful and benevolent towards all, so how can he justify violence? And the only way to bring peace and harmony back on earth is to empower ourselves spiritually and rid our minds of all negativities. This will uproot violence completely out of the world and the world would become the one that it was, serene and peaceful.




# The legacy and survival of the Fourth Estate

Initiatives promoting media literacy, particularly among youth, can help bridge the gap between traditional journalism and contemporary audiencesIn 1780, James Augustus Hicky published India's first printed newspaper, 'Hicky's Bengal Gazette,' also known as the Calcutta General Adv, normative power of print media.It was the printing press that propelled humanity into a new era of knowledge dissemination. In India, newspapers have become an essential pillar of democracy, freedom of expression, and public discourse. The celebration of Indian Newspaper Day reminds us of the transfer of a potent tool in the freedom struggle, awakening the masses to issues of injustice and fostering a collective national consciousness. The legacy of stalwarts like Mahatma Gandhi, who wielded publications like Young India and Harijan as instruments of change, underscores the unparalleled influence of newspapers in shaping society. Historically, the press has been a mirror reflecting societal truths, a watchdog ensuring accountability, and a platform amplifying diverse voices.Newspapers have been central to the articulation of ideas, the dissemination of information, and the fostering of debate and dialogue. The printed word has held power, credibility, and a permanence unmatched by fleeting digital narratives. Yet, the world of print media today faces an existential crisis. In an era dominated by smartphones, the internet, and instant news apps, the relevance of traditional newspapers is being questioned. Circulation and readership have declined sharply.Advertisements, which once constituted the backbone of newspaper revenue, have shifted to digital platforms. The COVID-19 pandemic accelerated this decline, as lockdowns disrupted distribution networks and readers turned to online alternatives. The Fourth Estate, embodied by traditional media, has paved the way for the Fifth Estate, represented by social media, as youth increasingly gravitate toward digital platforms for their news and engagement. India, despite its rich newspaper history, has not been immune to these global trends.While the country boasts a vibrant linguistic diversity in its press—with publications in Hindi, English and regional languages—even stalwarts like Dainik Bhaskar and Malayala Manorama are grappling with reduced readership. Legacy newspapers such as Deepika, India's oldest surviving Malayalam publication, and Mumbai Samachar, the nation's longest-running newspaper, now struggle to adapt to the digital age.The shift is not merely technological but also cultural. The younger generation's preference for quick, digestible content over in-depth reporting signals a change in information consumption patterns. Traditional newspapers, with their rich investigative journalism and nuanced storytelling, are increasingly viewed as slow and outdated.The immediacy of apps like Daily Hunt and platforms offering free e-papers has made paying for physical newspapers seem redundant. This decline, however, should not overshadow the irreplaceable value of print media.Unlike digital platforms prone to misinformation and algorithmic biases, newspapers have long been trusted for their credibility and editorial rigour. They offer a depth of coverage that ensures stories are not just told but examined and contextualised. Newspapers are archives of history, recording events with an accuracy and permanence that digital platforms, with their ephemeral nature, cannot replicate. Japan provides a remarkable case study in media literacy and the enduring power of print. Despite being at the forefront of technological innovation, Japan boasts the world's largest-circulated dailies, such as Yomiuri Shimbun with a circulation nearing 10 million and Asahi Shimbun not far behind. High literacy rates and a culture of respect for well-researched journalism have enabled newspapers to thrive even in a digital age. This example underscores the potential for print media to coexist with digital platforms when supported by an informed and engaged readership.Indian Newspaper Day is a reminder to recognise and preserve this legacy. While print media must innovate to survive, readers, too, bear a responsibility to support credible journalism. The rise of e-papers and hybrid models—combining print and digital—offers hope for the industry's evolution rather than extinction. Newspapers continue to play a vital role in fostering democracy.They provide a platform for marginalised voices, hold power to account, and offer citizens the information they need to make informed decisions. At a time when digital echo chambers threaten the very fabric of public discourse, newspapers serve as a counterbalance, offering diverse perspectives and challenging groupthink. The theme of survival is intrinsic to the narrative of Indian newspapers. Just as Hicky's Bengal Gazette persevered despite colonial censorship and competition, today's publications must navigate the challenges of the digital age. The story of newspapers is one of resilience and adaptation. From the handwritten Acta Diurna of Julius Caesar's Rome to Gutenberg's printing revolution, and from Hickey's modest four-pager to modern broadsheets like The Times of India, the medium has continually evolved to meet the needs of its time. As we celebrate Indian Newspaper Day 2025, it is an opportunity to reflect on the enduring significance of the printed word. While the medium may change, the principles of journalism—truth, accountability, and the public good—remain timeless. It is up to readers, journalists, and policymakers to ensure that these principles continue to thrive in an age of rapid technological change.









# అభిషేక్ శర్మ వీరబాదుడు.. ఈ బ్యూటీఫుల్ లేడీనే కారణం!




అభిషేక్ శర్మ.. ప్రస్తుతం ఈ పేరు మరోసారి మార్మోగిపోతోంది. అందుకు కారణం.. ఇంగ్లాండ్ తో తాజాగా జరిగిన తొలి టీ20లో బ్యాట్ తో అతడు ఊచకోత కోయడమే. 34 బంతుల్లో 5 ఫోర్లు, 8 సిక్స్‌ల సాయంతో 79 పరుగులు చేశాడు. పలు భారీ రికార్డులను తన పేరిట రాసుకున్నాడు. అయితే అతడి సక్సెస్ ఫుల్ క్రికెట్ కెరీర్ వెనక స్ట్రాంగ్ సపోర్ట్ సిస్టమ్ ఉంది. తండ్రి మాజీ క్రికెటర్. తల్లి మంజు, సోదరి కోమల్ శర్మ.. అభిషేక్ కెరీర్ ను తీర్చిదిద్దడంలో కీలకంగా వ్యవహరిస్తుంటారు. ముఖ్యంగా అతడి సోదరి కోమల్ శర్మ పాత్ర అయితే ఎంతో దాగి ఉంది.అభిషేక్ శర్మ ఆడే మ్యాచులకు అప్పుడప్పుడు హాజరయ్యే కోమల్ శర్మ చాలా సార్లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంటుంది. సోషల్ మీడియాలోనూ సెన్సేషన్ గా మారింది. గతేడాది ఐపీఎల్ సీజన్ లోనూ అభిషేక్ శర్మ ఆడే మ్యాచ్ లకు అతడి తల్లి, సోదరి కోమల్ హాజరై ఎంకరేజ్ చేశారు. ముఖ్యంగా కోమల్ అభిషేక్ కు సపోర్ట్ ఇచ్చే విషయంతో పాటు తన చార్మింగ్ ప్రెజెన్స్ తో నేషనల్ వైడ్ గా ఎంతో మంది క్రికెట్ అభిమానుల మనసు దోచింది. అయితే ఆమె మళ్లీ.. అభిషేక్ శర్మ తాజా ప్రదర్శనతో వార్తల్లో నిలిచింది. సోషల్ మీడియాలో ఆమె ఫొటోలు, వివరాలు తెగ చక్కర్లు కొడుతున్నాయి. ఈ నేపథ్యంలో అభిషేక్ శర్మ - కోమల్ మధ్య ఉన్న బ్రదర్ అండ్ సిస్టర్ బాండింగ్ గురించి కొన్ని విషయాలను తెలుసుకుందాం.కోమల్.. అభిషేక్ శర్మ కన్నా పెద్దది. మార్చి 20, 1994లో కోమల్ శర్మ జన్మించింది. ఆమె ఫిజియోథెరపీ డాక్టర్ కూడా. అందుకే అభిషేక్ శర్మ ఫిట్ నెస్ విషయంలోనూ ఆమె పూర్తి శ్రద్ధ తీసుకుంటుంది. అతడు ఆరోగ్యంగా, బలంగా ఉండే విషయంలో ఈమె పాత్ర ఎంతో కీలకం. అభిషేక్ కు మోటివేటర్ గా ఉంటూ అతడిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంటుంది. అతడు నిలకడగా క్రికెట్ ఆడేలా ఎప్పటికప్పుడు మోటివేట్ చేస్తుంటుంది.

సోషల్ మీడియాలో ఫుల్ క్రేజ్

తన సోదరుడు అభిషేక్ ఇన్ స్పైర్ చేయడంతో పాటు ఆన్ లైన్ ప్లాట్ ఫామ్స్ లో ఎంతో మంది అభిమానులను సంపాదించుకుంది కోమల్. పంజాబ్‌లోని అమృత్‌సర్‌లోని గురునానక్ దేవ్ యూనివర్సిటీలో ఫిజియోథెరపీలో బ్యాచిలర్ డిగ్రీ చేసింది కోమల్. జైపుర్‌లోని నిమ్స్‌లో మాస్టర్స్ పూర్తి చేసింది. ప్రస్తుతం అమృత్‌సర్‌లో ఫిజియోథెరపిస్ట్‌గా కొనసాగుతోంది. సోషల్ మీడియాలోనూ చురుగ్గా ఉంటుంది. తన కుటుంబంతో కలిసి దిగిన ఫొటోలను ఎప్పటికప్పుడు అభిమానులతో షేర్ చేసుకుంటూ ఉంటుంది. ఇన్ స్టాలో ఆమెకు లక్షల్లో ఫాలోవర్స్ ఉన్నారు.

# ప్లే.. మళ్లీ నిరాశపరిచిన రోహిత్ శర్మ.. ఏందయ్యా ఇది




రంజీ ట్రోఫీ ఎలైట్ మ్యాచ్‌లు ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ క్రికెట్‌లో ఫామ్ కోల్పోయి సతమతమవుతోన్న భారత స్టార్ క్రికెటర్లు ఈ రంజీ బరిలోకి దిగారు. కెప్టెన్ రోహిత్ శర్మ కూడా ఈ రంజీ బరిలో దిగిన సంగతి తెలిసిందే. అయితే పేలవ ఫామ్ తో ఇబ్బంది పడుతోన్న రోహిత్ మళ్లీ నిరాశపరిచాడు.తాజాగా జమ్ముకశ్మీర్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ముంబయి తరఫున బ్యాటింగ్ కు దిగిన హిట్ మ్యాన్ 19 బంతులు ఎదుర్కొని కేవలం మూడు పరుగులే చేసి ఔట్ అయ్యాడు. పేసర్ ఉమర్ నాజిర్ బౌలింగ్ లో పెవిలియన్ చేరాడు.నా వల్లే ప్రాబ్లమ్ అయితే ఎల్లిపోతా: రోహిత్ శర్మ"నా వల్లే ప్రాబ్లమ్ అయితే ఎల్లిపోతా: రోహిత్ శర్మ"

ముంబయి జట్టు ఇదే: యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ, అజింక్య రహానె (కెప్టెన్), శ్రేయస్ అయ్యర్, హార్దిక్ తామోరె (వికెట్ కీపర్), శివమ్ దూబె, శార్దూల్ ఠాకూర్, షంసి ములాని, తనుష్ కొటియన్, మోహిత్ అవస్తి, కర్ష్ కొఠారిమరోవైపు సౌరాష్ట్రతో దిల్లీ జట్టు కూడా ఆడుతోంది. బ్యాటింగ్ ఎంచుకుంది. రిషభ్ పంత్ దిల్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఇక ఆస్ట్రేలియా పర్యటనలో పేలవ ప్రదర్శన చేసిన విరాట్ కోహ్లీ కూడా దిల్లీ టీమ్ కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. కానీ మెడ నొప్పి కారణంగా ఈ మ్యాచ్ ఆడట్లేదు. రవీంద్ర జడేజా సౌరాష్ట్ర తరఫున ఆడుతున్నాడు. శుభ్‌మన్ గిల్ పంజాబ్ తో బరిలోకి దిగాడు.దిల్లీ జట్టు ఇదే: సనత్ సంగ్వాన్, యశ్ ధుల్, రిషభ్ పంత్ (వికెట్ కీపర్), ఆయుశ్ బదోని (కెప్టెన్), అర్పిత్ రాణా, మయాంక్ గుసైన్, సుమిత్ మాథుర్, జాంటీ సిధు, శివమ్ శర్మ, హర్ష్ త్యాగి, నవ్‌దీప్ సైని

# బాలయ్యకు కోసం ఈసారి అనిరుధ్?



సోషల్ మీడియాలో రీసెంట్ గా వైరల్ అయిన ఒక మీమ్‌లో, "రజనీకాంత్‌కు బక్కోడు (అనిరుధ్) ఉంటే, బాలయ్యకు ఈ బండోడు (తమన్) ఉన్నాడు" అనే డైలాగ్ బాగా చక్కర్లు కొట్టింది. ఈ వ్యాఖ్యను తమన్ కూడా ఒక ఇంటర్వ్యూలో సరదాగా గుర్తు చేసుకోవడం విశేషం. కానీ ఇప్పుడు ఈ లైన్స్ చేంజ్ అవుతున్నట్లు అనిపిస్తోంది. బాలకృష్ణ కొత్త సినిమాకు అనిరుధ్ రావిచందర్ సంగీతం అందించనున్నారనే వార్త టాలీవుడ్‌లో హాట్ టాపిక్ గా మారింది.అనిరుధ్ పేరు ఇప్పుడు టాలీవుడ్‌లో మళ్లీ సందడి చేస్తోంది. 'అజ్ఞాతవాసి'తో తెలుగు తెరకు పరిచయమైనా, ఆ సినిమా అనుకున్న స్థాయి విజయాన్ని అందుకోలేకపోయింది. కానీ 'జెర్సీ'తో ఆయన మళ్లీ టాలీవుడ్‌లో నిలదొక్కుకున్నారు. ఇక ఎన్టీఆర్ 'దేవర'తో పాన్ ఇండియా స్థాయిలో విజయం లభించింది. ఈ చిత్రంతో అనిరుధ్ తెలుగు ప్రేక్షకులకు మరింత చేరువయ్యాడు. ఇప్పుడు బాలకృష్ణ తదుపరి చిత్రానికి అనిరుధ్ సెట్టవుతున్నాడు అనేది ఒక కొత్త చర్చకు తెరతీసింది.బాలయ్య ప్రస్తుతం తన ప్రతిష్టాత్మక సినిమా 'అఖండ 2' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ సినిమాతో పాటు గోపీచంద్ మలినేనితో కలిసి మరో చిత్రానికి సిద్ధమవుతున్నారు. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'వీరసింహారెడ్డి' కమర్షియల్ గా మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు మళ్లీ వీరు కలిసి ఓ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ప్లాన్ చేస్తున్నారు.అయితే ఈ ప్రాజెక్ట్‌కు అనిరుధ్ సంగీతం అందిస్తారన్న వార్త ఒక పక్క అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తుండగా, మరొక పక్క తమన్ స్థానానికి ఎసరు పెట్టె అవకాశం ఉన్నట్లు టాక్ వస్తోంది. అనిరుధ్ ఇటీవలి కాలంలో 'జైలర్' సినిమాతో మరొక లెవెల్ కు చేరుకున్నారు. ఈ చిత్రంలో ఆయన అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సాంగ్స్ రజనీకాంత్ అభిమానులను ఉర్రూతలూగించాయి. 'జైలర్ 2' అనౌన్స్‌మెంట్ వీడియోలో కూడా ఆయన మ్యూజిక్ ప్రేక్షకులను ఆకట్టుకుంది.ఇదే పవర్ ను ఇప్పుడు బాలయ్య సినిమాకు తీసుకు వస్తే తమన్ కు రాబోయే రోజుల్లో పెద్ద సవాల్‌గా మారనుంది. తమన్ స్టాండర్డ్‌ను అధిగమించి, బాలకృష్ణకు సరిపడే మాస్ ఎలిమెంట్స్‌ను అనిరుద్ అందించగలరా అనేది ఆసక్తికరంగా మారింది. ఈ కొత్త కాంబినేషన్‌తో అభిమానుల్లో ఎదురుచూపులు మరింత పెరిగాయి. ఈ సినిమా కోసం అనిరుధ్ బలమైన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఇస్తారని అంచనా వేస్తున్నారు. గోపీచంద్ మలినేని శైలిలో యాక్షన్ డ్రామాకి అనిరుధ్ సంగీతం ఎలా ఉంటుందనే చర్చ మొదలైంది. మొత్తానికి, బాలకృష్ణ, గోపీచంద్, అనిరుధ్ కాంబినేషన్ టాలీవుడ్‌లో కొత్త ట్రెండ్ సెట్టర్‌గా మారే అవకాశాలున్నాయి. మరి అనిరుధ్ తన ప్రతిభతో ఈ ప్రాజెక్ట్‌కు ఏ రేంజ్ లో హైప్ తీసుకొస్తారో చూడాలి.

# డాకు మహారాణి అందం చూశారా!



పదేళ్ల క్రితం టాలీవుడ్‌లో అడుగు పెట్టిన ప్రగ్యా జైస్వాల్ ఆశించిన స్థాయి స్టార్‌డం దక్కించుకోలేకపోయింది. మిర్చిలాంటి కుర్రాడు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయినా కంచె సినిమాతోనే ఎక్కువ మంది ఈ అమ్మడిని గుర్తు పట్టడం మొదలు పెట్టారు. వరుణ్ తేజ్‌కి జోడీగా నటించి మెప్పించిన ముద్దుగుమ్మ ప్రగ్యా జైస్వాల్ మరోసారి తన అందంతో ఆకట్టుకుంది. సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా హీరోయిన్‌గా కంటే ఎక్కువగా సోషల్ మీడియా ద్వారానే పాపులారిటీని ఈ అమ్మడు సొంతం చేసుకుంది. ఇన్‌స్టాలో ఈ అమ్మడికి దాదాపుగా మూడు మిలియన్‌ల ఫాలోవర్స్ ఉన్నారు.తన సోషల్ మీడియా ఫాలోవర్స్ కోసం రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేసే ప్రగ్యా జైస్వాల్ తాజాగా మరోసారి తన అందమైన ఫోటోలను షేర్ చేసింది. ఈసారి నడుము అందం చూపిస్తూ క్లీవేజ్ షో చేసిన ముద్దుగుమ్మ అంతకు మించి అన్నట్లుగా తన అందంతో ఆకట్టుకుంది. ప్రతిసారి సింప్లీ సూపర్ అనిపించే విధంగా ఫోటోలకు ఫోజ్‌లు ఇచ్చే ముద్దుగుమ్మ ప్రగ్యా జైస్వాల్ మరోసారి తన అందంతో అలరించింది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అంటూ ఈ ఫోటోలు చెప్పకనే చెబుతున్నాయి. అందమైన ఈ అమ్మడి ఫోటోలు ఎప్పటిలాగే సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఇక ఈ అమ్మడు బాలకృష్ణతో అఖండ సినిమాలో నటించి హిట్ దక్కించుకున్న విషయం తెల్సిందే. ఆ సినిమా తర్వాత ప్రగ్యా జైస్వాల్ కెరీర్ ఊపందుకుంటుందని అంతా భావించారు. కానీ పెద్దగా ఆఫర్లు రాలేదు. కానీ ఇండస్ట్రీలోనే ఉండే విధంగా అడపా దడపా ఆఫర్లు వచ్చాయి. తాజాగా సంక్రాంతి కానుకగా వచ్చిన డాకు మహారాజ్ సినిమాలో బాలకృష్ణకు జోడీగా నటించి ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ప్రగ్యా జైస్వాల్ మరో విజయాన్ని బాలకృష్ణతో దక్కించుకుని టాలీవుడ్‌లో మరికొంత కాలం కొనసాగే అవకాశంను దక్కించుకుంది. ముందు ముందు సీనియర్ హీరోలకు ఈమె మోస్ట్ వాంటెడ్ అవుతుందా అనేది చూడాలి.గత సంవత్సరం హిందీలో ఈ అమ్మడు నటించిన ఖేల్ ఖేల్ మే సినిమా సైతం పెద్దగా ఆకట్టుకోలేదు. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద సందడి చేయక పోవడంతో బాలీవుడ్ నుంచి వస్తాయనుకున్న ఆఫర్లు చేజారాయి. ఆకట్టుకునే అందంతో పాటు మంచి స్కిన్ టోన్ ఉండే ఈ అమ్మడు తన ఫోటోలను రెగ్యులర్‌గా సోషల్ మీడియా ద్వారా షేర్ చేస్తూ వస్తుంది. కనుక ముందు ముందు అయినా ఈ అమ్మడికి ఇండస్ట్రీలో మరిన్ని ఆఫర్లు వస్తాయేమో చూడాలి. డాకు మహారాజ్ హిట్‌తో టాలీవుడ్‌లో ఈ ఏడాది రెండు మూడు సినిమాల్లో నటించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.

# 'స్పిరిట్' తొలి షెడ్యూల్ జకార్తాలోనా?



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో స్పిరిట్‌కి జోరుగా సన్నాహాకాలు జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే స్క్రిప్ట్ లాక్ చేసుకున్న సందీప్ ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నాడు. తాను రాసుకున్న పాత్రలకు ఎలాంటి నటీనటులైతే బాగుంటుంది? అన్న దానిపై సీరియస్ గా దృష్టి పెట్టి పని చేస్తున్నాడు. తన టెక్నికల్ టీమ్ ఇప్పటికే ఫిక్షైందని వినిపిస్తుంది. బ్యాలెన్స్ కీలక నటీనటుల ఎంపిక మాత్రం ఇంకా పూర్తవ్వలేదు.ఈ నేపథ్యంలో సినిమాకి సంబంధించిన ఓ ఇంట్రెస్టింగ్ విషయం లీకైంది. ఈ సినిమా తొలి షెడ్యూల్ ఇండోనేషియా రాజధాని జకార్తా లో ప్లాన్ చేస్తున్నారట. స్రిప్ట్ జకార్త లొకేషన్ డిమాండ్ చేయడంతో సందీప్ రెడ్డి అండ్ కో తొలి షెడ్యూల్ అక్కడ చేస్తే బాగుంటుందని భావిస్తున్నారట. ఇప్పటికే సందీప్ ఓసారి జకార్తా లొకేషన్లను పరిశీలించి వచ్చారట. అయితే కన్ఫర్మేషన్ కోసం మరోసారి తన టెక్నికల్ టీమ్, ఆర్ట్ డైరెక్టర్ తో కలిసి వెళ్లనున్నారని సమాచారం.ఫిబ్రవరి తొలి వారంలో జకార్తా పర్యటన ఉంటుందని వినిపిస్తుంది. సినిమాలో ఇదొక్కటే విదేశీ లొకేషన్ అట. మిగతా భాగమంతా ఇండియాలోనే చిత్రీకరణ ఉంటుందన ఇసమాచారం. సాధారణంగా సందీప్ రెడ్డి సినిమా షూటింగ్ అంటే ఇండియాలోనే వివిధ లొకేషన్లలో ఉంటుంది. ఎక్కుగా హైదరాబాద్, ముంబైలోనే జరుగుతుంది. అవసరం మేర సెట్స్ వేసి పూర్తిచేస్తారు. అలాగే సహజ వాతావరణంలోనూ షూటింగ్ నిర్వహిస్తుంటారు.స్టోరీని బట్టి లొకేషన్ మీద ఆధారపడతారు. అర్జున్ రెడ్డి, యానిమల్ షూటింగ్ ల కోసం ఆయన విదేశాలకు వెళ్లింది లేదు. కానీ స్పిరిట్ డ్రగ్స్ బ్యాక్ డ్రాప్ లో సాగే స్టోరీ అని ముందే హింట్ ఇచ్చాడు. ఈ నేపథ్యంలో కొన్ని సన్నివేశాలు జకార్తా లొకేషన్ డిమాండ్ చేయడంతో అక్కడికి వెళ్తున్నట్లు తెలుస్తోంది. మరి ఈ ప్రచారంలో నిజమెంతో తెలియాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM